ANDHRA BHOOMI
SECUNDERABAD ANDHRA PRADESH
Phone: Editorial—74803
Office—Three Lines—72126
Reg. H. 309.
Largest Circulated Telugu Daily Published From The Capital
ఉదయం * *

భూమి ప్రకటన రేట్లు
1967 ఏప్రిల్ 1 నుంచి
బ్యాలెన్సు 249 కి.మీ. వరకు కి.మీ. 18 3-00
బ్యాలెన్సు 250 కి.మీ. 12 కాలంకు .. 2-00
కంపెనీ కండక్టర్, కోర్టు కోటేషన్లు, కి.మీ. 4-00
కంపెనీ అప్రెంటిస్ బ్యాలెన్సు (పరీక్షా ఫీజు అదనం)
వివరాలకు: అడ్వర్టైజ్‌మెంట్ మేనేజర్, "ఆంధ్రభూమి" సికింద్రాబాద్ (ఆం.ప్ర.)

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

ఆంధ్రభూమి చందా రేట్లు

	స్థానిక చందాలు డ్యాకరా	రోడ్డు డ్యాకరా	విదేశం డ్యాకరా
ఒక కాలం	3-75	4-25	4-50
మూడు కాలంకు	11-00	13-00	14-50
అర్ధ సంవత్సరానికి	21-50	25-50	28-50
సంవత్సరానికి	42-00	50-00	56-00

వివరాలకు: సర్క్యులేషన్ మేనేజర్ "ఆంధ్రభూమి" సికింద్రాబాద్ (ఆం. ప్ర.)

సంపుటి 8 : సంచిక 177 * సికిందరాబాద్ 1—4—1968 సోమవారం * 6 పేజీలు : 12 పైసలు

అలహాబాద్ సమీపాన ట్రైయిన్ ప్రమాదంలో 18 మంది మృతి

ప్యాసింజర్, గూడ్స్ ట్రైయిన్లు ఢీకొన్న దుస్సంఘటనలో 29 మందికి తీవ్ర గాయాలు

అలహాబాద్, మార్చి 31 (పి.టి.ఐ)

ఇక్కడకు 37 కిలోమీటర్ల దూరంలోగల భార్వాడీ రోడ్ స్టేషన్‌వద్ద ఆగిఉన్న అలహాబాద్-ఆగ్రా ప్యాసింజర్ ట్రైయిన్‌ను ఎలక్ట్రిక్ గూడ్స్ ట్రైయిన్ ఢీకొన్న దుస్సంఘటనలో 18 మంది మరణించారు. 29 మందికి తీవ్రంగా గాయాలు తగిలాయి

మరణించిన వారిలో తొమ్మిదిమంది రైల్వే ఉద్యోగులు ముగ్గురు స్త్రీలు, ముగ్గురు పిల్లలు ఉన్నారు. గూడ్స్ ట్రైయిన్ డ్రైవర్ అక్కడి కక్కడే మరణించాడు.

గత అర్ధరాత్రి జరిగిన యీ ప్రమాదంలో ప్యాసింజర్ ట్రైయిన్ ముందు రెండు పెట్టెలు తునాతునకలై పోయాయి.

ప్రమాదం జరిగినట్టు సమాచారం అందగానే రైల్వే ఉన్నతాధికారులు, వైద్య సిబ్బందితో ప్రత్యేక ట్రైయిన్ అక్కడినుండి ప్రమాదస్థలానికి వెళ్ళినది.

ఈ ప్రమాదంలో గాయపడిన వారి కుటుంబాలకు తక్షణ సహాయానికై రైల్వే లోన్లు ఏర్పాట్లు చేసినది. ఉత్తర ప్రాంతాల పంజాబ్ 60కిపైగా ఉండవచ్చునని తెలుస్తున్నది.

గూడ్సు రైలు ఇంజన్ పూర్తిగా దెబ్బతిన్నది. ప్రయాణీకుల రైలుపెట్టెలు రెండు మరో లగేజీ వ్యాగనుతుత్తునియలైనవి. గూడ్సురైలుకు చెందిన ఆరు వ్యాగన్లు దెబ్బతిన్నవి.

ప్రమాదం వార్త తెలియగానే, వైద్యశాఖలు, వైద్యపరికరాలు, వైద్యులు గల ప్రత్యేక రైలును అలహాబాద్ నుండి హుటాహుటిన ప్రమాదస్థలానికి పంపారు.

ఉత్తర రైల్వే మండలం జనరల్ మేనేజర్ పి. సహాయ్, చీఫ్ ఆపరేటింగ్ సూపరింటెండెంట్ శ్రీ సహానీ తదితర రైల్వే అధికారులు కూడా వచ్చారు.

శ్రీమతి విజయలక్ష్మి పండిత్ తదితర రాజకీయ నాయకులు ప్రమాదం జరిగిన స్థలాన్ని నేడు ఉదయం సందర్శించారు.

రైల్వేభద్రతా శాఖ డిప్యూటీ కమిషనర్ రావు ఈ సంఘటనపై విచారణ ప్రారంభిస్తారు.

మృతిచెందినవారి కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి 5 వందల రూపాయల చొప్పున గాయపడినవారికి ఒక్కొక్కరికి 2 వందల రూపాయలు చొప్పున తాత్కాలికంగా ఆర్థికసహాయం అందజేస్తున్నట్టు కేంద్ర రైల్వేశాఖ ఉపమంత్రి (శ్రీ రామసుబ్బాలాల్ చతుర్వేది నేడు అలహాబాద్‌లో పత్రికా విలేకరులకు చెప్పారు. శ్రీ చతుర్వేది నేడు ఉదయం ఇక్కడ విమానంలో వచ్చి స్థానిక ఆస్పత్రులను సందర్శించి క్షతగాత్రులను పరామర్శించారు.

రాష్ట్రపతి సంతాపం

ఈ ప్రమాదంలో మృతిచెందినవారి కుటుంబాలకు సానుభూతి తెలియజేస్తూ రాష్ట్రపతి జాకిర్ హుసేన్ సందేశం పంపారు. రైల్వేశాఖమంత్రి శ్రీపూజాచారి కూడా సంతాపం వ్యక్తంచేసారు.

కార్మిక వివాదాల పరిష్కారానికి శాశ్వతయంత్రాంగం

కోర్టులవల్ల కార్మికులకు నష్టమని వి.వి. గిరి వివరణ

కొచ్చిన్, మార్చి 31 (యు.ఎన్.ఐ)

యజమానులు కార్మికుల మధ్య ఉత్పన్నమయ్యే వివాదాల పరిష్కారానికి శాశ్వత యంత్రాంగాన్ని నెలకొల్పాలని ఉపరాష్ట్రపతి శ్రీ వి.వి. గిరి సూచించారు.

ఈ వివాదాలను కోర్టులకు ఎక్కించడంవల్ల కార్మికులు తమ స్వశక్తిపై ఆధారపడి కోర్కెలు సాధించుకునే శక్తిని కోల్పోతున్నారని ఆయన అన్నారు.

కార్మికులకు సమస్యలు సమస్థితంగా నెరవేర్చబడినప్పుడు, కార్మిక సమస్యలతో జక్కీకి వేత్తలుకూడా ఉండాలన్న తమ కోర్కెలు అమలువల్ల పర్యవసించే లాభనష్టాలనుకూడా సమగ్రంగా పరిశీలించి తరువాతనే మేనేజ్‌మెంట్‌కు సమర్పించాలని శ్రీ గిరి సూచించారు.

కార్మికుల పక్షాన కొందరునిపుణులు యజమానుల కొందరు నిపుణులుఉభయ పక్షాలకు చెందిన నిపుణులు వివిధ ప్రతిపాదనలను సమష్టిగా పరిశీలించి పరిష్కార మార్గాన్ని కనుగొనవలెనని శ్రీ వి.వి. గిరి నేడు ఇక్కడ కేరళ హాండిక్రాఫ్ట్ పారిశ్రామిక సంఘాల సమావేశంలో సూచించారు.

తిన్నుకియాలో మత కలహాల కారణంగా కర్ఫ్యూ విధింపు

55మంది పోలీసులతోసహా 75 మందికిగాయాలు

మిల్లాంగ్, మార్చి 31

ఉత్తర అస్సామ్‌లో పారిశ్రామిక పట్టణమైన తిన్నుకియాలోమతకలహాలు చెలరేగినందువల్ల కర్ఫ్యూ విధించారు.

నిన్నసాయంత్రం చెలరేగిన ఈ మత కలహాలలో 55 మంది పోలీసులతోసహా మొత్తం 75 మంది తీవ్రంగా గాయపడినారు. వీరిలో ఇద్దరి పరిస్థితి ప్రమాదకరంగా ఉన్నది.

పట్టణప్రజలలో ఇంకా ఉద్రిక్తత ఉన్నప్పటికీ పరిస్థితి అదుపులోనేఉన్నట్టు పోలీసులు చెబుతున్నారు.

కర్ఫ్యూ ఉపసంహరిస్తూ ఉత్తర్వులు తిరిగి జారీ చేసే వరకు కర్ఫ్యూ అమలులో ఉంటుంది. సమీపంలోనే ఉన్న దిబ్రుగఢ్ పట్టణం నుండి పోలీసు దళాలను అత్యవసరంగా రప్పించారు. వీధులలో పోలీసులు గస్తీ తిరుగుతున్నారు.

ఇంత వరకు 60 మందిని అరెస్టు చేసారు.

అల్ప సంఖ్యాక వర్గానికి చెందిన ఒక వ్యక్తి నిన్న మధ్యాహ్నం ఇక్కడ బజారులో గోమాంసం విక్రయించడానికి ప్రయత్నించగా ఈ సమస్యపై ఘర్షణ ప్రారంభమయినది.

వివాదం చెలరేగకుండా పరిష్కరించి ప్రమాదం నివారిస్తామని అనుమానించి పోలీసులు ఈ వ్యక్తిని కస్టడీలోకి తీసుకున్నారు. అయితే ఆ తరువాత ఒక వర్గానికి చెందినవారు దాడాపు రెండువేల మంది పోలీసుస్టేషను ఎదుట గుమిగూడి నివాదాలు చేసారు. గోమాంసం విక్రయించినందుకు ఈవ్యక్తిని పంపటానికి ప్రయత్నించడంలేదు అని వారు ఫిర్యాదు చేసారు. క్రమంగా ఈ సమూహంలో ప్రజల సంఖ్య పెరిగిపోయినది ఆ తరువాత వీరు అందరూ సమీపపోలీసు స్టేషనుపై దాడి చేసి పోయి పట్టణంలోఒకవర్గంవారిఇళ్ళపై దుకాణాలపై రాళ్ళువిసరడంప్రారంభించారు. కొన్నిఇళ్ళకు నిప్పుఅంటించడానికి కూడా ప్రయత్నించారు. కొన్ని దుకాణాలను లూటీ చేసారు. ఈ సమూహాలను చెదర గొట్టడానికై పోలీసులు నాలుగుసార్లు లాఠీచార్జీ బాష్పవాయు ప్రయోగం చేసారు. అల్లరి మూకలు రాళ్ళు రువ్విన ఫలితంగా 14 మంది పోలీసులు గాయపడినారు.

తిన్నుకియాపట్టణంలో నేటిఉదయం నుండి మధ్యాహ్నం 12 గంటలవరకు దాదాపు ఎదు గంటలసేపు పోలీసులు, జనసమూహానికి మధ్య హోరాహోరీ పోరాటం సాగింది.

బరసుయాపాలెంనుండి పోలీసులపై రాళ్ళు, సీసాలు, విసిరారు.

నిన్న సాయంత్ర కలహం చెలరేగిన దగ్గరనుండి పోలీసులు ఇంతవరకు 150 మందిపైగా అరెస్టుచేసారు.

నిన్న నేటిఘర్షణల ఫలితంగా మొత్తం 75 మంది గాయపడినారని వారిలో పోలీసులు 55 మంది ఉన్నారని అధికారి ప్రతినిధి ఒకరు తెలిపారు.

ఈసమూహం నిన్న మూడుఇళ్ళను తగులబెట్టారు.

లఖింపూర్ జిల్లా పోలీసు సూపరింటెండెంట్ తిన్నుకియా పట్టణంలో మకాం చేస్తున్నారు.

కొచ్చిన్ బస్సు ప్రమాదంలో ఏడుగురికి గాయాలు

కొచ్చిన్ మార్చి 31 (యు.ఎన్.ఐ.)

పట్టణంలోని ఒక భవనం ప్రహరీ గోడకునేటిమధ్యాహ్నం ఒక పైవేటు నిటీ బస్సుగుద్దుకొన్నఫలితంగా బరుగురు స్త్రీలు, ఒక శిశువుతోసహా ఏడుగురు గాయపడ్డారు. గాయపడిన వారినందరినీ ఎర్నాకుళం జిల్లా ఆసుపత్రిలో చేర్చారు. వీరిలో ఒక స్త్రీ, శిశువు పరిస్థితి తీవ్రంగా ఉన్నట్టు తెలుస్తున్నది.

బస్సు గోడకు గుద్దుకొన్న తీవ్రత కారణంగా ఒక స్త్రీ బస్సులోని సీటు క్రింద ఇరుక్కుపోయినది. అగ్నిమాపక దళం సిబ్బంది ఆమెను అతికష్టంగాబయటికి లాగారు. ఆమె పరిస్థితి తీవ్రంగా ఉన్నట్టు తెలుస్తున్నది. ఈ బస్సులో 90మందిని క్రుక్కించినట్టు ప్రయాణీకులు చెబుతున్నారు.

శరావతి ప్రాజెక్టులో మరి రెండు జనరేటర్లకు గత బుధవారంనాడు అమెరికా రాయబారి ఛస్టర్ బౌల్స్ ప్రారంభోత్సవం జరిపిన పటి దృశ్యం. చిత్రంలో మైసూరు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్పనుకూడా చూడవచ్చు.

త్వరలో ఎ.ఐ.సి.సి. ప్రత్యేక సమావేశం

మిశ్రా ప్రభృతుల నోటీసుకు సమ్మతించగలనని నిజలింగప్ప ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 31 (పి.టి.ఐ. యు.ఎన్.ఐ.)

కాంగ్రెస్‌సంస్థాగత వ్యవహారాలపై చర్చకు ఎ.ఐ.సి.సి. అత్యవసర సమావేశాన్ని ఏర్పాటు చేయాలన్న అభ్యర్థనకు తాను సమ్మతించగలనని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప నేడు ఇక్కడ చెప్పారు.

ఎ.ఐ.సి.సి. సభ్యులు కొందరు కోరినవిధంగా, ఎ.ఐ.సి.సి. ప్రత్యేక సమావేశం త్వరలో జరుగవచ్చునని కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప నేడిక్కడ సూచనప్రాయంగా చెప్పారు.

శ్రీ నిజలింగప్ప బెంగుళూరు నుండి నేటి సాయంత్రం ఇక్కడకు వచ్చినపుడు విలేకరులతో మాట్లాడుతూ, ఎ.ఐ.సి.సి. అత్యవసర సమావేశాన్ని కొందరు సభ్యులు ఇచ్చిన నోటీసుపై పార్టీనియమావళి సమసరించి నిర్ణయం తీసుకోవడం జరుగుతుందని అన్నారు. అత్యవసర సమావేశం కోసం ఏభై మందికి పైగా సభ్యులు కోరినట్టయితే సమావేశాన్ని ఏర్పాటుచేయాలని నియమావళి నిర్దేశిస్తున్నది.

బీహార్ ఫిరాయింపులు తాను అసురక్షితగా భావిస్తున్నదని శ్రీ నిజలింగప్ప గట్టిగా సమర్థించుకున్నారు, మీరు పార్టీకి ఎదురుకోలేదు? లేదా, పరిస్థితిని విషమింపచేయనద్దని తిరుగుబాటువర్గం నాయకులకు ఎందుకు విజ్ఞప్తి చేయలేదు అని ఒక విలేకరి ప్రశ్నించగా, కాంగ్రెస్ అధ్యక్షుడు ఇలా జవాబు చెప్పారు: "నాకు (తిరుగుబాటు వర్గం) దృఢమైన నిర్ణయానికి వచ్చాడు. నేను పార్టీనాపోయిఉంటే పరిస్థితి మెరుగువడుతుందని అనుకోను. వారంతో టెలిఫోన్‌లో మాట్లాడినాను కాని వారి సమాధానం సంతృప్తికరంగా లేదు."

అనుభవజ్ఞుడైన కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ రామ్‌సుభాగ్‌సింగ్ తన సూచనపై పార్టీనా వెళ్ళాలనీ, ఫలానా విధంగా చేయాలని కొందరు వ్యక్తులు భల్లూరావు పట్టుపట్టినపుడు ఎవ్వరైనా చేయరలగనది ఏమీలేదని శ్రీనిజలింగప్ప అన్నాడు.

బీహార్ తోషిమండళ్ ప్రభుత్వానికి, పంజాబ్‌లో గిల్ మంత్రివర్గానికి కాంగ్రెస్ మద్దతు కొనసాగాలని పార్లమెంటరీ కమిటీ తీర్మానించినదని ఆయన గుర్తుచేసారు.

దేశంలోని వివిధ ప్రాంతాలలో మీరు పర్యటిస్తూతా అన్న ప్రశ్నకు, మైసూరు శాసనసభ బడ్జెట్ సమావేశం ముగిసిన తర్వాత పర్యటన కార్యక్రమాన్ని ప్రారంభించగలనని శ్రీ నిజలింగప్ప జవాబు చెప్పారు.

తన తర్వాత మైసూరు ముఖ్యమంత్రి పదవికి అభ్యర్థి ఎంపిక విషయం

(మిగతా 5వ పేజీలో)

పంజాబ్‌లో కాంగ్రెస్ మంత్రివర్గం ఏర్పాటుకు యత్నాలు

(పి.టి.ఐ.)

పంజాబ్ లెజిస్లేచర్ కాంగ్రెస్‌పార్టీ నాయకుడు శ్రీ జస్టిస్ సింగ్ రేరేవాలా నాయకత్వాన పి.సి.సి. ప్రముఖులు నేడిక్కడ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నిజలింగప్ప, అధిష్ఠానవర్గంలోని తదితర సభ్యులతో చర్చలు జరిపారు. పంజాబ్‌లో మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయగలస్థితిలో కాంగ్రెస్ ఉన్నట్టు వారు ప్రకటించారు.

తమను బలపరుస్తున్న శాసనసభ్యుల జాబితాను వారు రేపు కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ నిజలింగప్పకు అందజేస్తారు.

శాసన సభలో తమకు 60 మంది సభ్యుల మద్దతు ఉన్నదని వారు తెలుపుతున్నారు. 45 మంది కాంగ్రెస్ సభ్యులు ఏడుగురు కాంగ్రెస్ నుండే లోగడ వైదొలగిన వారు, ముగ్గురు అకాలీలు తమతో చేరారనీ, శ్రీ లక్ష్మణ్ సింగ్ గిల్ పార్టీ సభ్యులలో కొందరుతమతో చేరగలమని హామీనిచ్చారనీ వారు పేర్కొంటున్నారు.

శాసన సభ్యుల పార్టీల మార్పు నివారణకు త్రిసూత్ర పథకం

కేంద్ర హోమ్ శాఖ విభాగం సూచన: రెండు పార్టీల వ్యవస్థ ఏర్పాటు సాధ్యమని అభిప్రాయం

న్యూఢిల్లీ, మార్చి 31 (యు.ఎన్.ఐ)

శాసనసభ్యులు పార్టీ మార్పుడమనే ధోరణిని నివారించడానికిగాను కేంద్ర హోమ్ మంత్రిత్వ శాఖ పరిశోధనా విభాగం ఒక త్రిసూత్ర కార్యక్రమాన్ని సూచించినది.

ఈ కార్యక్రమంలో మొదటి సూత్రం ప్రకారం శాసనసభ్యులు చీటికి మాటికి పార్టీలు మారుస్తుంటే ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి లేక ప్రధాని శాసనసభను రద్దు చేయవచ్చు.

శాసన రీత్యాగాని, సాంప్రదాయకంగా గాని పార్టీలు మార్చిన సభ్యులు పదవులు చేపట్టకుండా నిషేధించాలని రెండవ సూత్రంలో సూచించారు.

బ్రిటన్‌లోవలె మంత్రివర్గ సభ్యుల సంఖ్యకు ఒక పరిమితి విధించాలని మూడవ సూత్రం నిర్దేశిస్తున్నది.

ఈ మూడు చర్యలు గైకొంటే ఇటీవల కొన్ని సంవత్సరాలుగా దేశంలో జరుగుతున్న పార్టీల మార్పిడి ధోరణి చాలావరకు నివారించవచ్చునని పరిశోధనా విభాగం అభిప్రాయపడ్డ వ్యక్తపరచినది.

మొదటిసూత్రం ప్రకారం శాసన సభను రద్దుచేయించి, ఎన్నికలు జరిపించడానికి ముఖ్యమంత్రులకు అధికారం లభిస్తుంది.

శాసనసభ్యుల పార్టీల ఫిరాయింపు ధోరణులను విచారించడానికిగానుఏర్పాటైన ఉన్నతాధికార సంఘం పరిశీలన నిమిత్తం పరిశోధనా విభాగం తయారు చేసిన ఒక పత్రంలో ఈ విషయాలు పేర్కొన్నారు.

మంత్రుల సంఖ్యపై పరిమితివిధించాలంటే రాజ్యాంగాన్ని సవరించవలసి ఉంటుందని, పార్టీలు మార్చిన సభ్యులకు మంత్రిపదవులు ఇవ్వరాదనే నిబంధన విషయంలో మట్టుకు ఒక సంప్రదాయంగా దానిని పాటించవచ్చునని సూచించారు.

బ్రిటన్‌లో వలె రెండు పార్టీలవ్యవస్థ రావడానికిగాను, పశ్చిమ జర్మనీలో చేసినట్టు చిన్న పార్టీలను శాసన రీత్యా నిషేధించాలన్న సూచనను పరిశోధనా విభాగం అంగీకరించలేదు.

భిన్నత్వం విశేషంగా కలిగిన మన దేశం వంటి దేశంలో రెండు పార్టీల వ్యవస్థ ఏర్పడగలదుమకోవడం భ్రమ మాత్రమేనని పరిశోధనా విభాగం అభిప్రాయ పడినది.

భారత దేశంలో పార్టీల సంఖ్య ఎక్కువగాఉంటూనేఉండటం సంభవమని పేర్కొన్నారు.

పార్టీ మార్చిన సభ్యుడిని అతడి నియోజక వర్గం కోటర్లు పదవి నుండి తొలగించాలన్న సూచనను పాటించడానికైవా రాజ్యాంగాన్ని సవరించడం అవసరపడుతుంది.

ఐక రాజ్యాంగం చేపట్టిన ద్వారా ఈ సూచనను అమలు జరపవచ్చునని పరిశోధనా విభాగం అభిప్రాయపడినది.

ఒక నియమావళినిరూపొందించుకొని దానిని పాటించడం మంచిదేనని, అది పలువురి ఆమోదం పొందడంగమనార్హమని పదవుల ఆశ చూపించి సభ్యులను పార్టీలు ఆకర్షించడం మానాలని పేర్కొన్నారు.

బీహార్ పి.సి.సి. అధ్యక్షునిరాజీనామా

పాట్నా, మార్చి 31 (యు.ఎన్.ఐ.)

మాజీ ముఖ్యమంత్రి నాయకత్వంలో పలువురు సీనియర్ పార్టీ నాయకులు పైదొలగడంతో బీహార్ ప్రదేశ్ కాంగ్రెస్‌లో ఏర్పడిన సంక్షోభం శ్రీ రామేశ్వరప్రసాద్ మిశ్ర పార్టీ అధ్యక్ష పదవికి రాజీనామా ఇవ్వడంతో మరింత తీవ్రమైనది.

శ్రీ మిశ్ర తన రాజీనామా లేఖను కాంగ్రెస్ అధ్యక్షునికి పంపించారు. ఆయన పార్టీ సభ్యత్వాన్ని మాత్రం వదులుకోలేదు.

రాజ్యసభకు, రాష్ట్ర శాసనసభకు జరిగిన ద్వైవార్షిక ఎన్నికలలో పార్టీ అభ్యర్థులు ఓడిపోవడమే తన రాజీనామాకు కారణమని శ్రీ మిశ్ర తన లేఖలో పేర్కొన్నారు. ఓడిపోయిన అభ్యర్థులు అధ్యక్షుడు ముస్లిములే. తన రాజీనామా లేఖను పత్రికలకు విడుదల చేశారు.

బీహారు కాంగ్రెస్ నాయకులలో ఒకరిపై మరొకరికి విశ్వాసం లేకుండా పోయినదని, పార్టీని రక్షించడానికి కాంగ్రెస్ అధ్యక్షుడు స్వయంగా జోక్యం కలిగించుకోవాలని శ్రీ మిశ్ర తన లేఖలో కోరారు.

తమ చర్యలవల్ల పార్టీకి ఎటువంటి దుర్గతి పట్టినా సరే లెక్కచేయకుండా పార్టీని గుప్పిట్లో పెట్టుకోవడానికే కొందరు ప్రతిష్ఠ కోల్పోయిన మూడా నాయకులు కృతనిశ్చయులై యున్నారని ఆయన ఫిర్యాదు చేశారు.

సంస్థాగత ఎన్నికల తరువాత పార్టీని పునరుజ్జీవింపజేసి అవసరాలు మేమీ కనుపించడంలేదని, అంతరించుకున్న పార్టీకి అధ్యక్షుడుగా ఉండదలచుకోలేదని ఆయన ఈ లేఖలో వ్రాశారు.

ప్రస్తుతపరిస్థితులలో పార్టీని కాపాడడానికి వివిధ జాతులను చెందిన యువకులకు ప్రాతినిధ్యంగల పి.సి.సి. ఏర్పాటు చేయడమొక్కటే మార్గమని ఆయన సూచించారు.

బీహార్ జిల్లాలలో సుమారు 60 శాతం వరకు గల వెనుకబడిన వర్గాల ప్రజలకు కాంగ్రెస్ మద్దతుతో శోషిత్ దళ్ ప్రభుత్వం ఏర్పాటు కొంత సమస్యను కలిగించిందని న్యాయసమ్మత పరిపాలన తిరిగి కొనసాగించడంలో ముఖ్య మంత్రి శ్రీ మండల్ కొంత వరకు కృతకృత్యుడు కూడా అయినారని, అయితే, కొందరు మురా నాయకులు ఆ ప్రభుత్వాన్ని తమ వ్యక్తిగత ముతా ప్రయోజనాలకోసం వినియోగించుకొన్నట్టు అనుమానాలు రేకెత్తాయని శ్రీ మిశ్ర ఈ లేఖలో వివరించారు.

బొంబాయిలో చిత్ర నిర్మాణం నిలిపివేత

బొంబాయి, మార్చి 31 (యు.ఎన్.ఐ)

బొంబాయిలో చలనచిత్రాల నిర్మాణము నేటి నుండి నిలిపివేసారు.

భారత చలనచిత్ర నిర్మాతల సంఘం నిర్మాతల గిల్డుసంయుక్త కార్యాచరణ సమితి నిర్ణయానుసారం నిర్మాణంనిలిపివేసారు.

నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లు ప్రదర్శకుల మధ్య తలయెత్తిన వివాదాలు పరిష్కారమయ్యే వరకు చిత్రనిర్మాణంఆపివెస్తున్నట్టు నిర్మాతల సంఘం ప్రతినిధి ఒకరు నేడిక్కడ చెప్పారు.

ఈ నిర్ణయం మూలంగా 150 కథా చిత్రాల నిర్మాణం, 50 వర్ణ చిత్రాల నిర్మాణం అర్ధాంతరంగా నిలచిపోయినది.

మద్రాసులో తయారవుతున్న హిందీ చిత్రాల నిర్మాణంకూడా దీనివల్ల దెబ్బతిన్నది.

స్టూడియోలను మూసివేయడంజరుగనిని నిర్మాణం నిలిపివేస్తున్నామనీ, పని వారికిమాత్రం ఎట్టినష్టం ఉండదనీ నిర్మాతల సంఘ ప్రతినిధి చెప్పారు.

'మిస్ ఇండియా'గా అంజు ముంతాజ్

బొంబాయి, మార్చి 31 (పి.టి.ఐ)

"మిస్ ఇండియా"గా ఈ యేడాది కుమారి అంజూముంతాజ్ జేగ్ ఎన్నికైనారు.

స్థానికమహిళల పత్రిక, సౌందర్య పోషణ వస్తువులను తయారుచేసే ఒక సంస్థకలిసి ఈపోటీని ఏర్పాటుచేసారు.

కుమారి జుగ్నుహారియా (బొంబాయి)కు ద్వితీయ స్థానం, కుమారి తాన్సిమ్ ఫకీరీ మహమ్మద్ (బెంగుళూరు)కు తృతీయస్థానం లభించినది.

కుమారి అంజూముంతాజ్ జేగ్ హైదరాబాద్ యువతి.

రాజకీయప్రయోజనాలసాధనకై మతకలహాలు రెచ్చకొడుతున్నారని ప్రధాని ఇందిరవిమర్శ

న్యూఢిల్లీ, మార్చి 31 (యు.ఎన్.ఐ)

కొన్నేళ్లక్రితంవలెనే అభివృద్ధి పథకానికి నేటికి ప్రాధాన్యం ఉన్నదని వివిధ సమస్యలపట్ల ఏకోన్నత దేశం పట్ల నా వైఖరి అవలంబించాలని కోరినందువల్ల నాకు ఉచితాసుచితాల దృష్ట్యా తగిన అభిప్రాయాలను ఏర్పరచుకోవడంనాకాటికి మరింతగా ఆవశ్యకమౌతున్నదని ప్రధాని ఇందిరాగాంధీ అన్నారు.

యుగళ్ఫ్ రేడియో, టెలివిజన్ ఇంటర్వ్యూలలో ప్రశ్నలకు సమాధానమిస్తూ నేను ప్రపంచంలో ఆర్థికసమస్యలు తలెత్తరాదనీ, సంపన్న దేశాలు, వర్ధమాన దేశాలమధ్య అంతరం విస్తృతమౌతున్నదని ప్రధాని అన్నారు.

"సంపన్నరాజ్యాలకు అందుబాటులో ఉన్న అవకాశాలను సాధనసంపత్తిలో ఎడుగు దేశాలకు కొంత సహాయాన్ని అభివృద్ధిచేయడం సాధ్యపడగలదని ఆశించాము. అయితే ఈరెండురకాల దేశాల మధ్యగల వ్యత్యాసం మరింతగా అధికమయ్యే రీతిలో వారు సహాయం చేస్తున్నారు" అని ప్రధాని అన్నారు.

భారత దేశంలోని రాజకీయ పరిస్థితి గురించిన ప్రశ్నలకు సమాధానం చెబుతూ ఈరోజు అస్థిరతలో ఉన్నదనీ అయితే దానినుండే బలపత్తిగా రూపొందగలదని ప్రధాని అన్నారు.

ప్రశ్నలకు సమాధానాలు చెబుతూ ప్రధాని ఈక్రింది అభిప్రాయాలు వ్యక్తం చేశారు.

స్వాతంత్ర్యప్రాప్తి సమయంలోను, ఆమెమ్మలు మేము మెచ్చు సమస్యలను చెబుతూన్నాము. ఆ సమస్యలను ప్రయత్నపూర్వకంగా పరిష్కరిస్తున్నాము. నేడు మేము మరొకవిధమైన సమస్యలను ఎదుర్కొంటున్నాము.

భారతదేశ సమైక్యతకు ఆనాడుకాని నేడుకాని ప్రమాదం ఏర్పడినట్టు నేను అనుకోవటంలేదు. మతకలహాల సమస్య ఉన్నది. అయితే స్వాతంత్ర్యప్రాప్తితోనాటి ద్వేషభావంలేదు. నేడు మత సామరస్యాల రాజకీయ ప్రయోజనాలకు కొన్ని శక్తులు ఉపయోగించుకొంటున్నాయి.

అనాలోచితంగా ఆవేశంవల్ల చెలరేగే కలహాలకన్నా ఉద్దేశపూర్వకంగా

(మిగతా 6వ పేజీలో)

ఖరీఫ్ పథకం అమలుకు సహాయం

జోగిపేట సమితి
జిల్లా కలెక్టర్ హామీ

జోగిపేట, మార్చి 31

మెదక్ జిల్లా కలెక్టర్ శ్రీ వి.పి.పి. రామారావు ఇటీవల జోగిపేట పంచాయతీ సభ్యుల సమావేశంలో జిల్లా అభివృద్ధి పథకాలను వివరించారు. పంచాయతీ సమితి, జిల్లా పరిషత్తులు ఆమోదించిన ప్రణాళిక లేకుండా జిల్లా బోర్డు కొత్త పథకాలను రూపొందిస్తుందని జిల్లా కలెక్టర్ ఈ సందర్భములో చెప్పారు.

ఖరీఫ్ పథకంలో పంటలను ఎక్కువ తేయుటకు ఖరీఫ్ పథకం రూపొందించబడినదని ఆయన ప్రకటించారు. పంటలను ఎక్కువచేయాలంటే విద్యుచ్ఛక్తి పథకం ఎంతో అవసరమని, అందుకు కాకు కృషిచేస్తున్నామని కలెక్టర్ ఈ సందర్భములో చెప్పారు. రసాయనిక ఎరువులను రైతులకు సకాలంలో అందజేయడానికి ప్రయత్నిస్తున్నట్టు శ్రీ రామారావు ఈ సందర్భములో చెప్పారు. ఈ ఖరీఫ్ పథకాన్ని విజయవంతము చేయుటకై రైతులకు దీర్ఘకాలిక, స్వల్పకాల రుణాలు ఇస్తామని కలెక్టర్ ఈ సందర్భములో చెప్పారు.

గ్రామీణ పరిశ్రమలకుకూడా ప్రభుత్వము తరవునుండి కావలసిన సహాయము లభిస్తుందని ఈ సందర్భములో చెప్పారు.

సమితి అధ్యక్షులు శ్రీ కె. లింగారెడ్డి ఈ సమావేశమునకు అధ్యక్షత వహించారు.

డి.డి.వో. శ్రీ ఆర్. ఇంద్రసేనరెడ్డి కూడా ఈ సమావేశంలో ప్రసంగించారు.

జిల్లా కలెక్టర్కు వ్యవసాయాధికారి శ్రీ శివకాకృష్ణయ్య ఖరీఫ్ ప్లాను తాత్పర్యాలను వివరించారు. ఈ ఖరీఫ్ పథకాన్ని చేపట్టిన గ్రామాలకు రసాయన ఎరువులు, క్రిమిసంహారక మందులు అందజేయబడతాయని సభ్యులకు హామీ ఇచ్చారు. సహకార విభాగం సహాయాధికారి శ్రీ రాజకూడా ప్రసంగించారు.

సమితి ప్రాంతంలో ఎత్తిపోత నీటి పథకాలను గురించి శ్రీ చంద్రయ్యఅర్య అడిగిన ప్రశ్నలకు ఆర్. డి. వో శ్రీ డి. పరమహంస సమాధానమిచ్చారు. జిల్లా పరిషత్ చైర్మన్ శ్రీ జగపతిరావు, శాసనమండలి సభ్యుడు శ్రీ ఎస్.ఎ.జ్ఞానరెడ్డి, చంద్రయ్యఅర్య, శ్రీ వెంకట్ రాజేశ్వర్ తదితర ప్రభృతులు ప్రసంగించారు.

వ్యవసాయ పరికరాల సక్రమ నిర్వహణ ఆవశ్యకత

మంత్రి తిమ్మారెడ్డి వివరణ

హైదరాబాద్, మార్చి 31

ఎంతో విలువగల పరికరాల సక్రమ నిర్వహణావశ్యకతను గూర్చి వ్యవసాయమంత్రి శ్రీ పి. తిమ్మారెడ్డి నేడిక్కడ వివరించారు.

వ్యవసాయశాఖలో బండలు పగులగొట్టే సిబ్బందిని ఇండియన్ టెక్నోనేట్రన్సుతో మూడు రోజులపాటు జరిగిన శిక్షణశిబిరం ముగింపు సందర్భంగా ప్రసంగిస్తూ, యీ సారి ఇట్టి శిక్షణ శిబిరం కర్నూలులో జరుగగలదని ప్రకటించారు. ప్రతి జిల్లాలోకూడా ఇట్టి శిక్షణ కార్యక్రమాలు అమలు జరిగాలని ఆయన అన్నారు. మొక్కలను పరీక్షించటానికి ఉపయోగించే వ్యవసాయ పరికరాలను మంచి స్థితిలో ఉంచడ ఉపయోగించడంలోనూ పచ్చేనెల 15వ తేదీనుండి రైతులకు శిక్షణ ఇచ్చే కార్యక్రమం ప్రారంభమౌతుందని మంత్రి ప్రకటించారు. ట్రాక్టర్ల డ్రైవింగ్‌లో కూడా శిక్షణ కార్యక్రమం ఏర్పాటుచేసినట్టు ఆయన చెప్పారు.

బండలు పగులగొట్టడంలో గల సాధక బాధకాలను గూర్చి ప్రసంగిస్తూ రాష్ట్రంలోగల 30 యూనిట్లు సకాలంలో మందులు సరఫరాకాక సక్రమంగా పనిచేయలేక పోతున్నాయని శ్రీ తిమ్మారెడ్డి అన్నారు. ఇండియన్ టెక్నోనేట్రన్సు వారు మందుల సరఫరాకు ఇప్పుడు ముందుకు వచ్చారని దీనివల్ల ఇకముందు యీ పని సక్రమంగా జరుగగలదని ఆశిస్తున్నామని శ్రీ తిమ్మారెడ్డి అన్నారు.

జావుల త్రవ్వకంపై ఇండియన్ టెక్నోనేటర్స్ తీసుకువచ్చిన తెలుగు పుస్తకాన్ని శ్రీ తిమ్మారెడ్డి ఆవిష్కరించారు.

ఆలియాబాద్ గంగపుత్ర సంఘం ఎన్నికలు

హైదరాబాద్, మార్చి 31

ఆలియాబాద్‌లోని గంగపుత్రసంఘం ఎన్నికలు ఉగాదినాడు జరిగినవి. సంఘ సర్వసభ్య సమావేశానికి శ్రీ ఎ. శాలరామ్ అధ్యక్షత వహించారు.

అధ్యక్షులుగా శ్రీ. జి. కుమారస్వామి, ఉపాధ్యక్షులుగా శ్రీ కె.రామదాస్, పి. శంకరయ్య, కార్యదర్శిగా శ్రీ. ఎ. యాదయ్య, కోశాధికారిగా శ్రీ. జి. సత్యనారాయణ, ఏకగ్రీవముగా ఎన్నికైనారు.

జాతి రక్షణకృషిలో వైమానిక దళం ప్రముఖ పాత్ర

భారత వైమానికదళం 36వ సంవత్సరాలక్రితం అప్పటికే బాగాపాతవడిపోయిన కొద్దివిమానాలతో, ఆరుగురు అధికారులు, 19మంది ఇతర వైమానిక దళ ఉద్యోగులతో ఏర్పాటు అయింది. అటువంటి దళం ఈనాడు సువిశాలమైన భారతదేశ రక్షణావసరాలకూ, మాతృదేశ సరిహద్దు పరిరక్షణకు అనుగుణంగా అత్యంత శక్తివంతమైన దళంగా రూపొందింది. భారత వైమానిక దళం ఇంతకట్టుదిట్టంగా అభివృద్ధిసాధించగలదని ఆనాడు ఎవరూఊహించికూడా ఉండలేదేమో. భారతవైమానికదళఅభివృద్ధి ఉత్తరమైన కార్యభారాన్ని నిర్వహించడానికి విలుగా శీఘ్రంగా అభివృద్ధి చెందింది. అంతేకాదు ఈ దళం బాధ్యతలను సక్రమంగా కట్టుదిట్టంగా నిర్వహించగలదని ఋజువు అయింది.

భారత సాంఘట్టన సంఘం (స్కౌట్స్ సంఘం) చేసిన తీవ్ర కృషి ఫలితంగా 1933 ఏప్రిల్ 1వ తేదీన భారతవైమానిక దళం ఏర్పడింది. వైమానిక దళంలో భారతీయులను చేర్చుకొని వారికి కమిషన్లు మంజూరు చెయ్యాలనీ భారతీయ సిబ్బందితో భారతవైమానిక దళం ఏర్పాటు చెయ్యాలనీ భారతీయ నాయకులు గట్టిగా కోరినఫలితంగా ఈ సంఘం ఏర్పడింది. అలా వైమానిక దళంలో చేరినవారిలో కొందరికి ప్రథమ ప్రపంచసంగ్రామ కాలంలో కమిషన్లు మంజూరు అయ్యాయి. వీరిలోహర్దిత్‌సింగ్ మాలిక్, లెఫ్టినెంట్ ఇంద్రలాల్‌రాయ్, లెఫ్టినెంట్ ఎస్. జి. వెలింగ్కర్ సుప్రసిద్ధులు. వీరిలోరాయ్ వెలింగ్కర్ దురదృష్టవశాత్తు యుద్ధంలో మరణించారు.

రెండవ ప్రపంచయుద్ధం

రెండవ ప్రపంచయుద్ధం ప్రారంభం అయ్యేవరకు 1930వరకు భారతవైమానికదళం శీఘ్రంగా అభివృద్ధి చెందలేదు రెండవ ప్రపంచసంగ్రామం ప్రారంభమయేనాటికి భారత వైమానికదళంలో 19 మంది ఆఫీసర్లు, 269 మంది ఇతర ఉద్యోగులు మాత్రమేఉన్నారు. ఐరోపాలోనూ, మధ్యప్రాచ్యంలోనూ రాయల్ వైమానికదళం అనేక బాధ్యతలనునిర్వహించవలసి వచ్చినపుడు భారతవైమానికదళాన్ని విస్తరింప చేయాలని నిర్ణయించారు. తీరప్రాంతాల రక్షణ నిమిత్తం కరాచీ, కలకత్తా, బొంబాయి ముద్రాసు, కొచ్చిన్, విశాఖపట్టణాలలో వైమానికదళాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఆగ్నేయఆసియాలో జపాన్ బలపడి భారతదేశానికి ప్రమాదంగా తయారు కావడంతో మరికొన్ని క్రొత్త దళాలను ఏర్పాటు చేయవలసి వచ్చినది ప్రపంచ యుద్ధం ప్రారంభమైన కొత్త రోజులలో బర్మా యుద్ధంలో భారత వైమానిక దళం కాలూకు మొదటి స్క్వాడ్రన్ పాల్గొన్నది.

1943 నాటికి భారత వైమానికదళాలలో తొమ్మిది స్క్వాడ్రన్లు ఏర్పడ్డాయి. వివిధ రంగాలలో వివిధభాధ్యతలకు సంబంధించి భారతీయ విమానదోడకులుఅపూర్వమైనప్రావీణ్యంనపాదించారు. అప్పటికే పాతవైన పాపిలైట్ విమానాల స్థానే లైసాండర్ విమానాలను వాడుకలోకి తీసుకొని రావడం జరిగింది. ఆ తరవాత వీటిస్థానే హరికేన్ విమానాలు వచ్చాయి బర్మా యుద్ధంలో పాల్గొన్న అనేక మంది భారతీయ వైమానికదళ ఉద్యోగులకు విమాన దోడకులకు అపూర్వ ధైర్యసాహసాలు ప్రదర్శించినందుకుగాను పతకాలు లభించాయి.

దేశ విభజన

కొమ్మిరి స్క్వాడ్రన్లు మాత్రమే ఉన్నప్పటికీ రాయల్ భారతవైమానిక దళం ప్రపంచ లో మంచి పేరు ప్రతిష్ఠలు సంపాదించుకొన్నది. దేశానికివచ్చిన దేశ విభజన జరుగుతున్న సమయంలో రవాణా అవసరాలు తీర్చే నిమిత్తం 10వ స్క్వాడ్రన్ ఏర్పాటు ప్రారంభమైంది. దేశ విభజన ఫలితంగా శాశ్వత ప్రాతిపదికపై పశ్చిమ పంజాబు పశ్చిమోత్తర సరిహద్దు రాష్ట్రం. సింధు రాష్ట్రాలలో నిర్మించిన విమానాశ్రయాలు మారు కాకుండా పోయాయి. కొమ్మిరిదుటిలోనూ రెండు స్క్వాడ్రన్లు తగ్గాయి. వీటికితోడు బోధకులూ పని చేస్తున్న అనేక మంది బ్రిటన్‌కు చెందిన ఉద్యోగులు వెళ్ళిపోయారు. వారి స్థానే క్రొత్త వారిని నియమించవలసి వచ్చింది. క్రొత్త విమాన స్థావరాలు నిర్మించవలసి వచ్చింది, దాంతో పాటు క్రొత్త స్క్వాడ్రన్లు ఏర్పాటు అవసరంఅయింది.

దేశ విభజన జరిగినప్పుడు పాకిస్తాన్ నుంచి దాదాపు 80 వేల మంది కాందిశీకులను భారతదేశానికి చేరవేసే బాధ్యత భారత వైమానిక దళం వీక్షకులదే. అది ఇంకా కొనసాగుతూనే ఉంది. పాకిస్తాన్-కాశ్మీర్ పై దాడి జరిపినప్పుడు భారత వైమానికదళం కాశ్మీర్ రక్షణ విషయంలో అత్యంత ప్రముఖ పాత్ర వహించింది. భారతపై న్యాయాలు భారత వైమానికదళం అన్ని విభాగాల మద్దతు ఇచ్చింది.

ఆ సమయంలోనే విమానాలు అత్యధికంగా పెరికావడం "తే" లో స్థావరం ఏర్పాటు కావడం జరిగింది.

1962 లో కాశ్మీర్‌లో యుద్ధ విరమణ జరిగిన తరవాత భారత వైమానికదళం దేశంలోనూ, విదేశాలలోనూ సహాయక కార్యక్రమాలలో పాల్గొన్నది. విదేశాలలో నిర్వహించిన కార్యక్రమాలలో సమితి తరపున నిర్వహించిన కార్యక్రమాలు ముఖ్యమైగల కాంగోలో యునైటెడ్ నేషన్స్ శాంతిరక్షక విమానాలు నడపడానికి విమానచోదకులను వైమానికదళ సిబ్బందిని పంపడం జరిగింది. ఆ తరవాత కటాంగాలో జరిగిన యుద్ధంలో సమితి దళాలకు మద్దతు ఇవ్వడానికి మనదేశం నుంచి కాన్‌బెరా విమానాలు వెళ్ళాయి.

చైనా దండయాత్ర

1962 లో చైనా మన దేశంపై దురాక్రమణ జరిపినప్పుడు మనరవాణా విమానాలకు, పాలిశాఫ్టర్ విమానాలకు పరీక్షా సమయం వచ్చింది. 1964 లో భారత వైమానికదళంలోకి పాలిశాఫ్టర్ విమానాలు వాడకంలోకి వచ్చాయి. తరవాత 1962లో ఈ విమానాలు యుద్ధరంగంలో పాల్గొన్నాయి. 1962 రవాణా విమానాలకు పాలిశాఫ్టర్ విమానాలు ఎక్కువగా అవసరమయ్యాయి. ఉత్తుంగ హిమవత్పర్వత ప్రాంతాలకు సైనికులను, సైనిక సామగ్రులనూ చేరవేయడానికీ, క్షతగాత్రులను సురక్షిత ప్రాంతాలకు తీసుకొని వెళ్ళడానికీ ఈ విమానాలు ఎంతో ఉపకరించాయి.

1962సెప్టెంబరులో పాక్ సైన్యాలు ఛాంబ్ రంగంలో అంతర్జాతీయ సరిహద్దును అధిగమించినప్పుడు భారత వైమానికదళం వైమానికదళంకి రావలసి వచ్చింది.ఆ సమయంలో భారత వైమానిక దళం శక్తిసామర్థ్యాలు లోకవిదితం అయ్యాయి.

భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటినుంచీ మన వైమానికదళ సిబ్బందికి వివిధ రంగాలలో గట్టి శిక్షణ ఇవ్వడానికి నిరంతరంగా కృషి జరిగింది. దానితోపాటు విమానాల తయారీకి సంబంధించిన రంగంలో అత్యంత అభివృద్ధి సాధించడానికికూడా కృషి జరుగుతున్నది.

పైలట్లకు శిక్షణ

కారును నడపటం, మోటారే విమానాన్ని నడపటంకూడా నేర్చుకోవచ్చు ఎవరైనా. కాకపోతే నేర్చుకోవాలన్న ఆసక్తి, అభిలాష ఉండాలి. అవి ప్రతి వారిలోనూ ఉండవు. కారు నడపటంలో శ్రద్ధాసక్తులు కొరవడితే, ముందు బంపర్ వంగిపోవటంతోనో, వెనుక సామాన్లు వేసుకునే అరకి సొట్ట పడటంతోనో సరిపోతుంది. విమానాల విషయంలో అలా కాదు. అతి స్వల్పంగా చెప్పాలంటే, ఎంతో ఖరీదయిన విమానానికి తీవ్ర నష్టం సంభవించవచ్చు. మరికొన్ని సందర్భాలలోనైతే అంతటితో అగక ప్రాణాపాయమే జరుగవచ్చు.

అందుచేత ఎంతో ఖరీదుగల విమానాలను ఉపయోగిస్తూ ఉంటే వైమానిక దళం: పైలట్లను ఎన్నిక చేయడంలో నైతేనేమి, వారికి శిక్షణనివ్వటంలోనైతేనేమి ఎంతో జాగ్రత్తవహించవలసి ఉన్నదనే విషయం ఏమంటే?

యుద్ధ సమయంలో విమానాలను నడపగల స్థాయిని చదుకోవాలి అంటే పైలట్లు ఎంతో శ్రమించవలసిఉంటుంది. అయితే పైలట్లకు నేర్పేరు ఘట్టాలలో తర్ఫీదివ్వడమవుతుంది కనుక ఆ శ్రమ తీవ్రత కొంత తగ్గుతుంది. యువ వైమానికులకు ఒక్కొక్కరకం విమానాన్ని నడపడం ఎలాగో అందులోని సాధక బాధకాలు ఏమిటో క్రమంగా తెలియ చేయడమవుతుంది. ఇందువల్ల, విమానాలు నడపడంలో ఎదురయ్యే సమస్యలేమిటో క్షుణ్ణంగా అలుసుకుని, వారావారి సామర్థ్యాలకనుగుణంగా పనిచేసే పైపుణ్యాలను సహితం అలవరచుకుని, పైలట్లు, వైమానిక దళంలో భాగాలు అభివృద్ధిలోనే స్థానం సంపాదించుకునేందుకు అవకాశం ఏర్పడుతుంది.

పరిజ్ఞానం చేసుకుని వైమానిక దళంలో చేరేందుకు వచ్చేవారిని పైలట్లుగా ఎన్నికచేసి చేర్చుకునే పూర్వమే, వారికి విమానాలను నడపడంలో ఇచ్ఛ, అభిరుచి ఏపాటి ఉన్నవి పరీక్షించడమవుతుంది. అభ్యర్థులను ఎన్నికచేసే మండలి కార్యస్థానాలలో ఉండే ప్రత్యేక యంత్రాల సహాయంతో, వారివారి శ్రద్ధాసక్తులను పరీక్షించి తెలుసుకుంటారు. తగిన లక్షణాలు కలవారుగా తలేవారినే పైలట్లుగా చర్చి శిక్షణ పొందేందుకు ఎన్నిక చేస్తారు.

శిక్షణా స్థావరాలలో మొట్టమొదటగా, 150 హార్స్ పవర్ గల పైపర్ టి-2 రకం విమానాన్ని ఉపయోగిస్తూ, విమానాలను నడపడానికి సంబంధించిన విద్యలో అభ్యాసం చేస్తారు.అలుసు విమానంలో ఎన్నెన్ని భాగాలు,యంత్ర సాధనాలుఉంటాయో వాటిలో ఒక్కొక్కదాని ఉపయోగం ఏమిటో, దేనిని ఏవిధంగా ఉపయోగించాలో, భాగా అనుభవం గడించిన శిక్షకులు, పైలట్లుగా తర్ఫీదు పొందుతున్న వారికి బోధపరుస్తారు. పేర్లతోసహా అన్నింటినీ వారి మనస్సుల్లో నాటుకుపోయేట్లు నూరిపోస్తారు. ఉత్తరోత్తరా విమానాలను నడపడానికి పూనుకున్నప్పుడు దేనికి ఎక్కడా ఆలోచించేందుకు గానీ, తడుముకునేందుకుగానీ అవకాశం ఉండదు కనుక. అందుకు అవసరమే ఏర్పడని విధంగా ప్రతిఅంశం క్షుణ్ణంగా బోధించడమవుతుంది.

అయితే ఇంతటితోనే వారి శిక్షణ అయిపోలేదు. జయప్రదంగా శిక్షణ యావత్తు ముగించడానికి జరగవలసినది ఇంకా చాలా ఉంది. ఒంటరిగా విమానాన్ని పైకి తీసుకుపోయి క్రిందకు తేవటము ఎలాగో ఒకసారి తెలుసుకున్నాక శిక్షణ పొందే పైలట్లకు, గగనవీధిలో విమానాన్ని చిత్రవిచిత్ర రీతులలో విన్యాసాలు చేయించటమెలాగో నేర్పడమవుతుంది. దరిమిలా, నిర్దిష్టమైన ఒక చోటినుంచి మరొక చోటికి వెళ్ళి రావటం ఎలాగో, బయటికి చూడకుండా కేవలంఎదురుగాకన్పించే వేర్వేరు యంత్రసాధనాలనూ, పరికరాలనూ మాత్రమే చూస్తూ విమానాలననడపడమెలాగో, రాత్రి వేళల్లో, చీకటిలో విమానాలు నడపడమెలాగో కూడా బోధపరుస్తారు.

విమానాలను నడపడంలో మెలకువలన్నిటినీ నేర్చడంతోపాటు, వైమానికులు నేర్చుకోవలసిన ఎన్నో ఇతర సిద్ధాంత పరమైన అంశాలను, వారికి ఎరుకపరుస్తారు. విమానాలు, విమానాల ఇంజన్లు, విమానాలను నడిపేవారు అనుసరించవలసిన మార్గాలనూ, చేరవలసిన లక్ష్యాలనూ తెలిపే పటాలు, రేడియో రేడార్ వంటి ఎన్నిటిని గురించో సంగతి సందర్భాలను బోధపరుస్తారు. వాతావరణ పరిశీలన శాస్త్రానికి, వాయుయాన వైద్య శాస్త్రానికి సంబంధించిన విషయాలను టూకీగా తెలియచేస్తారు. ఈ యీ అంశాలలో లిఖిత పరీక్షలలో వారుఉత్తీర్ణులు కావలసి ఉంటుంది.

వైమానిక దళానికి చెందిన పైలట్లు వైమానికులు మాత్రమే కారు, అధికారులు కూడాను. అందుచేత, వైమానిక దళ నిర్వహణను గురించి తమ క్రింద పనిచేసేవారి యోగక్షేమాలు, అవసరాలను గురించీ కూడా వారు తెలుసుకుని ఉండటం అవసరం.

ఈనాడు ఎంతోసునిశితమయిన అత్యధునాతన మైన విమానాలు వాడకంలోకి వస్తున్నాయి. వీటిలో ఎన్నో ఎన్నో విచిత్రమైన ఆధునిక పరికరాలు, సాధనాలు అమర్చి ఉంటున్నాయి. వాటిని అర్థం చేసుకోవటం, సమర్థవంతంగా, ప్రయోజనకరంగా వాటిని ఉపయోగించుకోవడం ఏమంత సులభమైన పని కాదు. అందుచేతనే ప్రతి ఘట్టంలోనూ శిక్షణ పొందుతున్న పైలట్లు ఏనాటి అభివృద్ధి చూపుతున్నదీ, శ్రద్ధాసక్తులను కనబరుస్తున్నదీ గమనించితెలుసుకుంటూ ఉంటారు. విమానం వేలమీద ఉండగానే, వేర్వేరు యంత్ర పరికరాల, సాధనాల ఉపయోగాలను, వాటిని పని చేయించవలసినపద్ధతులనూ, బోధించడమవుతుంది. నేలమీదినుంచి బయలుదేరిన దగ్గరినుంచి మళ్ళీ క్రిందికి దిగేవరకూ అవసరాన్నిబట్టి విమానాన్ని ఎన్నెన్ని విధాల మెరుపువలె దూకించవచ్చునో, ఆయా సందర్భాలలో తీసుకోవలసిన జాగ్రత్త లేమిటో, చేయవలసిన పనులేమిటో ప్రత్యక్షంగా రూపించడమవుతుంది.

ఈయీఅంశాలన్నిటిని తర్ఫీదుపొందే పైలట్లు బోధపరుచుకున్నట్లు నమ్మకం చిక్కినా మీదట శిక్షకులు, విమానాలను నేల మీదినుంచి పైకి తీసుకు పోవడం ఎలాగో, విమానాశ్రయం చుట్టూ ప్రదక్షిణలుచేయడం ఎలాగో, క్రిందికి దిగడం ఎలాగో నేర్పుతారు. ఆతర్వాత పక్కన శిక్షకుడు ఎవరూ లేకుండా ఒంటరిగానే విమానాన్ని పైకి తీసుకువెళ్ళి క్రిందకు తెచ్చే అవకాశం ఆయా పైలట్లకు లభిస్తుంది. వారికి బోధించడమవుతుంది. అభ్యాసపూర్వకమైన శిక్షణ కూడా వారికి లభిస్తుంది.

పైలట్లుగా తర్ఫీదు పొందవారిచేత, ఆరుబయట శరీర వ్యాయామం చేయించడ మవుతుంది. రకరకాల ఆటలను, డ్రిల్లునూ, విన్యాసాలనూ నేర్పుతూ ఉండడమవుతుంది. శిక్షణపొందే పైలట్లు వీటిలోపాల్గొనడం ప్రావీణ్యత కలిగించటం అతి ముఖ్యమైన పరిగణనకు నోచుకుంటుంది. వారివారి సామర్థ్యాలనుబట్టి ఏవైనా వ్యాయామాలను పెట్టుకునేందుకు కూడా అవకాశం కల్పించడమవుతుంది.

శిక్షణకు సంబంధించిన తతంగంలో, తరవాతి ఘట్టాలలో సహితం ఇదే విధానాన్ని అనుసరించడమవుతుంది. మామూలురకం విమానాలనుంచి, క్రమంగా అతి వేగంగా ప్రయాణంచేయగల పరికరాల తరకం జాంబర్ విమానాలు జెట్ విమానాల వరకూ అన్నిటినీ ఎలా నడపాలో వాటిలో అమర్చిన సాధనాలను పరికరాలనూ ఎలా ఉపయోగించాలో వారికి బోధపరచడమవుతుంది. భాగా ఉన్నతస్థాయికి వచ్చిన వారికి, హాకింపేటలోఉన్నస్థావరంలో వాంపైర్ రకం జెట్ విమానాలను ఉపయోగించడంలో తర్ఫీదిస్తారు. ఇక, రవాణా విమానాలను నడిపే పైలట్లకు యెల్ వాంక అనే చోట ఉన్న స్థావరంలో

నాటక ప్రదర్శనలో సినిమా ప్రొజెక్టర్ ఉపయోగం

దర్శకుడు సి. యస్. రావు వివరణ

హైదరాబాద్, మార్చి 31

ప్రపంచ రంగస్థల దినోత్సవం సందర్భంగా ఆంధ్రప్రదేశ్ నాట్యసంఘం ఆధ్వర్యంలో గత బుధవారంనాడు ఇక్కడ ఏర్పాటైన సభలో ప్రముఖ చలన చిత్రదర్శకులు శ్రీ సి. యస్. రావు ప్రసంగిస్తూ రంగస్థలం ద్వారా సమాజంలో విప్లవాత్మకమైనమార్పులు సాధించవచ్చునని చెప్పారు. అందుకు కారాక్రాణంగా బర్లెండు చరిత్ర నుంచి కొన్ని ఘట్టాలు వివరించారు. ఇటీవల తమ బర్లిన్ పర్యటనానుభవాలను తెలియచేస్తూ ఇంగ్లండు, ఇర్మనీ, చెకోస్లావేకియా, రష్యా మున్నగుదేశాలలో రంగస్థల ప్రగతిని వివరీకరించారు. ముఖ్యంగా చెక్ కళాకారులు నాటక ప్రదర్శనతో సినిమా ప్రొజెక్టరును ఎంత చక్కగా వాడుకుంటున్నారో ఉదాహరణ పూర్వకంగా చెప్పారు. మన నాటక కళాకారులురంగస్థల సహాయంతో ప్రజలకు పాశ్చాత్య ప్రపంచానికి ఉత్తమ సందేశాలు అందివ్వాలని ఉద్బోధించారు.

నాట్య సంఘం నిర్వాహక కార్యదర్శి శ్రీ పోతుకూచి సాంబశివరావు సభికులకు స్వాగతంచెబుతూ వక్తలను పరిచయంచేశారు. ఈ సంవత్సరం జరిగే ప్రపంచరంగస్థలదినోత్సవాలలోమానవ హక్కుల పరిరక్షణలో రంగస్థలం వహించేపాత్ర గురించి చర్చిస్తారని అన్నారాయన.

నాట్యవిద్యాలయ గౌరవ డైరెక్టరు శ్రీ ఎ.ఆర్. కృష్ణ మాట్లాడుతూ ప్రాచీన నాటక సాహిత్యంలో మానవ హక్కుల పరిరక్షణను ఉద్బోధించిన రచనలెన్నో వున్నాయని, "మృచ్ఛకటిక" అందుకు చక్కటి ఉదాహరణ అని చెప్పారు. ప్రజల తమ హక్కులకోల్పో గుర్తింప చేసుకోవానికి ఉత్తమ నాటకాలను నాటక కర్తలు వ్రాయాలని శ్రీ కృష్ణ అన్నారు.

మాక్సుముల్లర్ భవన్ డైరెక్టర్ డాక్టర్ ఒపేలం పాశ్చాత్య నాటక రంగంలోని వివిధ పరిణామాలను వివరించారు. జర్మను నాటక కర్తల కవుల రచనల నుంచి మానవ హక్కులను ఉద్బోధించే రసవత్తర భావాలను చదివి వినిపించారు.

శ్రీ పోతుకూచి సాంబశివరావు వందన సమర్పణ గావించారు.

అరబ్ రిపబ్లిక్‌కు నూతన రాజ్యాంగం

మే నెలలో జనవాక్య సేకరణ అనంతరం దేశంలో సార్వత్రిక ఎన్నికలకు సన్నాహాలు

కైరో, మార్చి 31 [పి. టి. ఐ]

ప్రెసిడెంట్ నాసర్ నేడు అరబ్ రిపబ్లిక్ ప్రజలకు కొత్త రాజ్యాంగాన్ని సమర్పించారు.

పౌరుల ప్రథమిక హక్కులకు ఈ రాజ్యాంగంలో సంపూర్ణ రక్షణకల్పించబడినదనీ, వాక్ స్వాతంత్ర్యం, పత్రికా స్వాతంత్ర్యం ఆలోచనా స్వాతంత్ర్యానికి ఇకముందు ఎట్టి ప్రమాదం ఉండదనీ పరిపాలనా యంత్రాంగాన్ని శాసన వ్యవస్థను పూర్తిగా ప్రజాస్వామ్య పద్ధతులలో పునర్వ్యవస్థీకరించబడుతుందని నాసర్ ప్రకటించారు.

ఈ రాజ్యాంగం ద్వారా కోర్టులకు అత్యున్నతాధికారం హక్కులు లభిస్తాయనీ, గ్రామంనుండి పార్లమెంటువరకు అన్ని స్థాయిలలో ప్రజాప్రతినిధుల ఎన్నికకు ఈ రాజ్యాంగంద్వారా ఇక్కుత్తు అవకాశం కలుగుతుందనీ, నాసర్ ప్రకటించారు.

ఈ రాజ్యాంగ కార్యక్రమం ముసాయిదాలో మొత్తం పది సూత్రాలు కలవు.

ఈ రాజ్యాంగముసాయిదాపై జనవాక్య సేకరణకై మేనెలలో ప్లెబిసైట్ జరుగుతుంది. ఆ తరువాత ఈ రాజ్యాంగం ప్రకారం పార్లమెంటు ఎన్నికలు జరుగుతాయి.

కంచి శంకరాచార్య త్వరలో నగరానికి రాక

సికింద్రాబాద్, మార్చి 31

కంచికామకోటి పీఠాధిపతి జగద్గురు శంకరాచార్యులవారు ఏప్రిల్ 30తేదీన ప్రాంతంలో ఇక్కడికి వస్తారు.

ఏప్రిల్ 7వతేదీ వరకు స్వామివారు ఖమ్మంలో వసంత నవరాత్రుత్సవాలు జరుపుతారు. అక్కడినుండివారుసూర్యాపేట, నల్గొండ, చిట్యాల, పౌటుప్పల్, మాల్కాపూర్ మీదుగా యాత్రసాగిస్తూ హైదరాబాద్ చేరుకొంటారు.

ప్రజలకు సందేశం

ఖమ్మం, మార్చి 31

ఉగాది పండుగ సందర్భంగా, కంచికామకోటి పీఠాధిపతి శ్రీ జగద్గురు శంకరాచార్య తమ ఖమ్మం విడిదినుండి రాష్ట్ర ప్రజలకు ఈ క్రింది సందేశాన్ని అనుగ్రహించారు.జగద్రక్షకుడైన సర్వేశ్వరుని సహస్ర నామములలో యుగాది కృష్ణ ఒకటి.కాలచక్రంలో ఒకకల్పము తర్వాత మరియొక కల్పము,యుగము తర్వాత యుగము సంవత్సరం తర్వాత సంవత్సరం పరిభ్రమిస్తూ ఉంటాయి. భగవానుని ఆజ్ఞానుసారంగా ఈ కార్యక్రమం కొనసాగుతున్నది. సంవత్సరం ప్రారంభంలో ఈ పరమ సత్యాన్ని గుర్తులోకి తెచ్చుకొంటే గత సంవత్సరంతో జరిగిన చేదును మరచి, పోయినికి విలు కలుగుతుంది. బాధల క్షేత్రంలో ప్రారంభమయ్యే జీవితంవిన్యాసాన్ని అనుభవాలు పొందడానికి దారితీస్తుంది వసంత రుతువు ప్రారంభంలో లభించే చేపపూతతో తయారు చేసిన పచ్చడిని ఉగాదినాడు రుచిచూడడం అనాదితంగా వస్తున్న సంప్రదాయం. ఈ సంప్రదాయం విలువను గుర్తిస్తూ ఒక పారి తత్వరుని స్మరించడం అవసరం. దీనివల్ల కాలచక్రం ధర్మచక్రం, మనకు అన్ని విధాలా రక్షగా ఉంటాయి.

మహాకవి ధూర్జటి బహుముఖ ప్రజ్ఞ

ఖమ్మం సభలో పండితుల వివరణ

ఖమ్మం, మార్చి 31

"ధూర్జటి కవిత్వంలో మాదుర్యమే గాక సర్వజ్ఞత్వము, బహుముఖ నిర్వహణశక్తి కనబడతాయి. ప్రతి పద్యం గుండెలలోంచి దూసుకువెడుతుంది. లక్షణం, అలంకారం, పదబంధం, రసం మొదలైన నవిపాటంతటపేకవితాధారలో తేలియాడినట్లు ఓలలాడిస్తాయి"అంటూ స్థానిక రిక్కాబజార్ సైన్సుకాలేజీ తెలుగు పండితులు శ్రీ యం. శ్రీనివాసరావు నవసాహితీ అధ్యయన సమితివారు జిల్లా కేంద్ర గ్రంథాలయములో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరించారు.

పట్టణములోని పలువురు సాహిత్యాభిమానులు, రచయితలు విచ్చేసిన ఈ సమావేశానికి శ్రీ పడిభోట్ల వెంకటప్పయ్యశాస్త్రి అధ్యక్షత వహిస్తూ నిజంగా ధూర్జటి తన కవిత్వాన్ని చేపవికే ముడుపుగట్టారన్నారు. శ్రీ కోట్ల మర్ల నాగేశ్వరరావు వందన సమర్పణ గావించారు.

యల్ ఐసి.రుణాని కివరంగల్ మునిసిపాలిటీ విజ్ఞప్తి

(ఆంధ్రభూమి విలేకరి)

వరంగల్, మార్చి 31

వరంగల్ పట్టణం అభివృద్ధి కార్యక్రమాల అమలుకై 6 లక్షల రూపాయల రుణం ఇవ్వాలని, జీవిత భీమా కార్పొరేషన్‌కు పట్టణ మునిసిపాలిటీ విజ్ఞప్తి చేసినది.

గత గురువారంనాడు ఇక్కడ జరిగిన పట్టణ మునిసిపాలిటీ సర్వసభ్య సమావేశంలో భీమా కార్పొరేషన్‌కు పై విధంగా విజ్ఞప్తిచేస్తూ ఒక తీర్మానం ఆమోదించారు.

ఈసమావేశానికి మునిసిపల్ చైర్మన్ శ్రీ పి.ఉమారెడ్డి అధ్యక్షత వహించారు.

పట్టణంలో మంచినీటి కొరతఉన్న పెక్కుప్రాంతాలకు నీటి సరఫరా సౌకర్యాలనుసమకూర్చడానికిమునిసిపాలిటీ తన అశక్తతను వ్యక్తం చేసినది. నీటి సరఫరా గొట్టాలు అమర్చడానికితగిన నిధులులేకపోవడంవల్ల ఈఏర్పాట్లు చేయలేక పోతున్నారు.

అయితే ఇంజనీరింగ్ కాలేజి ప్రాంతానికి ప్రత్యేకం నీటి సరఫరాకు గొట్టాలు అమర్చడానికి నిధులు సమకూర్చాలని ప్రజాప్రతినిధులు వారికి మునిసిపాలిటీ విజ్ఞప్తి చేసినది.

నగరంలో రోడ్లమరమ్మతునకై 6వేల రూపాయలు మంజూరు చేసారు. అల్పాదాయ వర్గాలవారికి గృహనిర్మాణానికి 9వేల 6వందల రూపాయలు మంజూరు చేసారు.

జాలసముద్రం ప్రాంతంలో 151 ప్ల

నగరంలో ఉగాది వేడుకలు

హైదరాబాద్, మార్చి 31.

నగరంలో ఉగాది వేడుకలు యీ సంవత్సరం కొత్త పథంలో అతివైభవంగా జరిగాయి.

రవీంద్ర భారతిలో కళా ప్రపూర్ణ ఆధ్వర్యంలోను, ఆకాశవాణి కేంద్రంలోను కవి సమ్మేళనాలు జరిగాయి. ఉత్తమ చిత్రాలకు ప్రభుత్వ బహుమతుల ప్రదానోత్సవం నాటి సాయంత్రం రవీంద్ర భారతిలో జరిగినది.

విజయనగర కాలనీ

విజయనగర్ సంక్షేమ సంఘంవారు శుభిశామండలి మైదానంలో రెవిన్యూ శాఖ మంత్రి సమక్షంలో ఉగాది ఉత్సవాలను ఘనంగా జరిపారు.

ప్రాతః కాలంలో ప్రభాత భేరీ అ తరువాత సామూహిక ప్రార్థనలు జరిగాయి. ఈ సందర్భంలో ఆటల పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు వంచారు. పరస్పర శుభాకాంక్షలు వంచాంగ శ్రవణం జరిగింది.

ఈ సంఘం వారు ఉగాది సమ్మేళనం జరపడం మరొక ముఖ్య విశేషం రెవెన్యూ మంత్రి శ్రీ వి. బి. రాజు యీ సమ్మేళనానికి అధ్యక్షత వహించారు. శాస్త్రి ప్రజలు ప్రప్రథమంగా ఉగాండుగను సామూహికంగా జరుపుకుంటున్నారని జన సంబంధ, శ్రామిక మంత్రి, శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ తమ సందేశంలో తెలియ జేశారు. శ్రీ వి. బి. రాజు ప్రసంగిస్తూ, రేపటినుంచి తొలగింపును ఉగాది కానుకగా వర్ణించారు. ఆహార పదార్థాలు అ నే కం ఇప్పుడు స్వేచ్ఛగాలభిస్తాయనీ, దానితో గృహిణుల పరిస్థితి మెరుగు అవుతుందనీ ఆయన అన్నారు.

సర్వశ్రీ శేషేంద్ర శర్మ, శశాంక, కైలాసుద్దీన్, దివాకర్ల వేంకటావధాని తదితరులు సమావేశంలో ప్రసంగించారు.

అనంతరం సాంస్కృతిక ప్రదర్శనం జరిగింది.

డబీర్ పుర

డబీర్ పూరలోని భారతనగర్ యువజన మండలి వారు గాంధీ స్మారక ఉన్నత పాఠశాలలో ఉగాదిఉత్సవాలను వైభవంగా నిర్వహించారు. శ్రీమతి ఎల్లా ప్రగడ సీతాకుమారి ముఖ్య అతిథిగా వచ్చారు. శ్రీ బొంగులూరి నరసింహ శర్మ పంచాంగ శ్రవణం జరిపారు.

లక్కడికోటె

అక్కడికోటెలోని జాతీయ ఉన్నత పాఠశాల మైదానంలో ఉగాది సందర్భంగా బహిరంగసభ జరిపారు. ఆటల పోటీలలో గెలుపొందిన వారికి నీటి పారుదల శాఖామంత్రి, శ్రీ శీలం సిద్ధారెడ్డి బహుమతులు ఇచ్చారు. శ్రీ మీర్ కమాలుద్దీన్ అలీఖాన్ ప్రసంగిస్తూ ఉత్సవం ప్రాముఖ్యతను వివరించారు.

ఫతేవుల్లా బేగ్ లేన్

ఫతేవుల్లా బేగ్ లేనులోని మునిసిపల్ ఆటమైదానంలో ఉత్సవ నిర్వహణ సంఘం ఆధ్వర్యంలో వివిధఆటలపోటీలు జరిగాయి. బహిరంగ సభ కూడా జరిగింది.

ఫ్రిక్షన్ మార్కెట్

దేవుడి పాంతపు యువజన సంఘం వారు వైభవంగా ఉత్సవాలు జరిపారు. జిల్లా విద్యాశాఖాధికారి శ్రీ మీర్జా సర్వరాజ్ అలీ అధ్యక్షత వహించారు. నగర కార్పొరేషను స్థాయీ సంఘం అధ్యక్షుడు శ్రీ యాదగిరి బహుమతులు అందజేశారు. ప్రభాత భేరీలు, పంచాంగ శ్రవణం, సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి.

అశోక్ యువజన సంఘం

సికింద్రాబాదు టంకర్ బస్తీలో, అశోక్ యువజన సంఘంవారు ఉగాది సందర్భంగా పూజ జరిపారు. భీమకాన్త శ్రీ ఎం. కృష్ణస్వామి నాయుడు హరికథా కాలక్షేపం చేశారు.

సీతాఫల్ మండి కార్మిక సంక్షేమ కేంద్రం

సీతాఫల్ మండిలోని కార్మిక సంక్షేమ కేంద్రంలో అనేక మంది నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు. కార్మిక సలహా మండలి సభ్యుడు శ్రీ దండి నరసింహ, కేంద్ర సిబ్బంది సహాయంతో ఉత్సవాలు నిర్వహించారు. పంచాంగ శ్రవణం, ఆటలు జరిగాయి. వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీ టి. రామకృష్ణ వందన సమర్పణ చేశారు.

పారిశ్రామిక కార్మికుల నిమిత్తం ఖంట నగరాలలోని నాలుగు కార్మిక సంక్షేమ కేంద్రాలలో వివిధ సాంస్కృతిక రంగాలలో పోటీలను ఏర్పాటు చేసారు. జన సంబంధ, శ్రామిక మంత్రి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ యీ కార్యక్రమాలలో పాల్గొన్నారు. కార్మిక సలహా మండలి సభ్యుడు డా. కె. సత్యనారాయణస్వామి, శ్రీమతి సుమిత్రాదేవి (ఎం. ఎల్. ఎ) కార్మిక సంక్షేమ కేంద్రాల సూపరింటెండెంట్ శ్రీ ఎం. యాదగిరి, జన సంబంధశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీ క్రోవి రామారావు పరుసగా ఆజమాబాదు ముషీరాబాదు, సీతాఫల్ మండీ, సనత్‌నగర్ లలోని కార్మిక సంక్షేమ కేంద్రాలలో సభికులను ఉద్దేశించి ప్రసంగించారు.

అకౌంట్స్ పరీక్షా ఫలితాలు

CALCUTTA, March 30.

The following is the list of successful candidates who appeared for the intermediate examination in Accounts conducted by the Institute of Cost and Works Accountants of India in January

Intermediate exam.

Roll Nos. 9 10 18 37 38 66 77 89 91 93.
103 24 35 48 67 74 83 93.
215 87.
334 44 65 74 78 97.
438 44 58 64 77.
503 54 58 61 86 94 99.
600.
1303 13 36 65 97.
1602 17 27 29 42.
1932.
2213 36.
2010 13 25 32 34 38.
2409 30 34 40 44 45 50 55 65 92.
2528 45 51 62 70 85 90.
2610 43 89.
2700 65.
2905 16 35 39.
2940.
3403 21 44 71.
3723.
3936 41.
4167 84 99.
4200.
4432 38 46 50 68.
4547 64 93.
4647.
4752 62 66 77.
4823 31 38 76 78 79.
4938 41.
5011 20 61.
5117 73 99.
5280 97.
5371.
5485 94.
5504 07 24 41 98.
5640 43 67 71.
5702 04.
5821 26 35 40 92 98.
5942.
6056 71 78 85.
6199.
6203 91.
6329 35 49 67.
7401 04 22 42 44 49 57 74 82 95.
7528 53 72.
8005 10 30 35 48 69 90 97 99.
8108 34 48.
8214 21 29 35 45 50 58.
8519 23 31 40 56 58 72.
8612 56 57.
9218 21 34 39 68.
9410 14.
9603 04 05 08 17 26 37 51 74 79 82.
9711.
9809 12 27 29 41 47 60 64 66 67 69 83 98.
9901 04 10 36 37 52 57 65 69 73 82.
10017 21 25 45 62 64 79 80 89 90.
10105 07 22 27 39 41 45 58 79 83 85 86.
10212 55 76 90 92.
10334 39.
10443 48 50 68 82.
10501 09.
10646.
11833 64.
11928 31.
12009 40 50.
12231.

Final exam.

7 12 22 25 26 28 29 31 37 38 53 64 70 77 80 87.
108 11 21 29 55 59.
240 41 45 52 88.
510.
703 08.
808.
1013 14.
1102 20 25 29 30 31 33 36 75 78.
1200 09 12 19 94.
1417 22 31.
1505.
1607 13.
1735 36 43 48.
1815 18 21 29 47 49 52 63 66 68 73 77 85 93 98.
1919 36 40 57 60 63 69 96.
2016 33 34 56 61 73 91 97.
2110 16 31 56 63 65 66 75.
2216 19 44 47 53 58 60 91.
2613 33 40 49 59 61 66.
3001 03 20 28 31 43 70.
3229 38 53 56.
3401 12 16 19 21 30.
3505 21 22 31.
3703 22 34.
3806 10 11 17 20 22 23 28 50 55 67 73 76 79 96 98.
3900 10 14 17 28 29 48 53 72 76 88.
4006 18 25 36 37 45 48 59 64 65 73 77 85 92.
4102 06 07.
4413 21.
4502 03 07 27 32.
4603 17.

ఆర్.టి.సి. సిబ్బంది కరువుభత్యంపై త్వరలో చర్చలు

సంయుక్త సమావేశం ఏర్పాటుకు ముఖ్యమంత్రి హామీ

హైదరాబాద్, మార్చి 31

ఆర్.టి.సి సిబ్బంది సంఘం ప్రతినిధి వర్గం అధ్యక్షుడు శ్రీ మక్దూమ్ మొహియుద్దీన్ నాయకత్వాన ఇటీవల ముఖ్యమంత్రి బ్రహ్మానందరెడ్డిని కలిసి సిబ్బంది కరువుభత్యాన్ని హెచ్చించాలని విజ్ఞప్తి చేసారు.

జీవితావసర వస్తువుల ధరలను బట్టి కరువుభత్యం నిర్ణయించడ మటుంచి, రాష్ట్ర ప్రభుత్వోద్యోగులలో సమానంగానయినా కరువుభత్యం ఇవ్వడానికి ఆర్.టి.సి. మేనేజ్‌మెంటు అంగీకరించక పోవడం విచారకరమని ఈ ప్రతినిధి వర్గం ముఖ్య మంత్రికి వివరించినట్టు తెలిసినది.

ఎక్స్‌గ్రేషియాగా ఇచ్చిన ఏక మొత్తం ఆర్థిక సహాయాన్ని కరువు భత్యంలో కలిపివేయడంపట్ల ఈ ప్రతినిధివర్గం నిరసన తెలిపినది.

యూనియన్ ప్రతిపాదనలను పరిశీలిస్తానని, ఏప్రిల్ రెండవవారం యూనియన్ ప్రతినిధులు, మేనేజ్‌మెంటు ప్రతినిధుల సంయుక్త సమావేశం ఒకటి ఏర్పాటు చేయగలనని ముఖ్యమంత్రి మాటు ఇచ్చినట్లు తెలిసినది.

నగరంలో వృత్తివిద్యా శిక్షణ కేంద్రం

న్యూఢిల్లీ, మార్చి 31

వికలాంగులకు, అశక్తులైన వారికి పునరావాసం కల్పించేందుకుగాను బొంబాయి, హైదరాబాద్ నగరాలలో ప్రయోగాత్మక ప్రాతిపదికపై రెండు వృత్తి విద్యాశిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఏప్రిల్ 1వ తేదీ నుంచి ఈ కేంద్రం ప్రారంభిస్తారు. ఈ కేంద్రం అమెరికా ప్రభుత్వ వృత్తి శిక్షణ పునరావాస కల్పన వ్యవహారాల శాఖ సహాయ, సహకారాలతో నెలకొల్పబడింది. ఒకప్పుడు అంగ వైకల్య, అశక్తి పర్యవసి తర్వాత కోలుకొని ఏదైనా పని చెయ్యడానికి లేదా శిక్షణ పొందడానికి అవకాశం కలిగినవారిని ఈ కేంద్రంలో చేర్చుకొంటారు. ఉన్న అవకాశాలేమిటో వారికి తెలియచెసి వైద్య సంస్థలు, శిక్షణకేంద్రాలు, ఉపాధికల్పన శాఖలకు వారిని పంపడం జరుగుతుంది. ఈ కేంద్రంలో పరిశీలనా విభాగంలో ఒక కర్మాగారం కూడా ఉంటుంది. ఎవరిని ఎక్కడకు పంపాలో నిర్ణయించేందుకు సలహా సంప్రదింపుల విభాగం కూడా ఏర్పాటు చేశారు.

ఇక సలహా సంప్రదింపుల విభాగంవారు, వికలాంగులకు, శారీరకంగానూ, మనః ప్రవృత్తి రీత్యానూ సామాజిక పరిస్థితుల దృష్ట్యానూ వారికి గల అవసరాల దృష్ట్యా తగు సలహానిచ్చి దారి చూపుతారు. ఒక వేళ వారికి కొంత వైద్యసహాయం అవసరమయ్యేపక్షంలో అందుకు సంబంధించిన సంస్థల ద్వారా తగు సహాయం లభించేట్లు చూస్తారు.

ఉద్యోగాలను అన్వేషించటంలో ఇతరులతో పాటు వికలాంగులు కూడా ఏ విధంగా పోటీ చేయగలరో ఈ కేంద్రాలు తెలియ చేస్తాయి. వికలాంగుల పునరావాసానికి తగిన ప్రణాళికలను రూపొందించడానికి తోడ్పడతాయి. వికలాంగులు వేర్వేరు పరిశ్రమలలో పని సంపాదించడానికి అవసరమైన కొత్త సాధనాలను, పరికరాలను సృష్టించడానికై నిర్విరామంగా ఈ కేంద్రాలలోని కార్యాలాలలో పరిశోధనలు జరుగుతూ ఉంటాయి.

ఈ ఒక్కొక్క కేంద్రానికి తగు సలహాల నిస్తూండడానికి ఒక మండలి ఏర్పాటవుతుంది. దీనిలో ప్రభుత్వం తరపు ప్రతినిధులూ, పరిశ్రమల యజమానులు, కార్మికులు, పునరావాస సంస్థల తరపు ప్రతినిధులూ, మనస్తత్వ శాస్త్రవేత్త ఒకరూ, వైద్య నిపుణులూ సభ్యులుగా ఉంటారు.



ఉపప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్ భూటాన్ పర్యటన సందర్భంగా మార్చి 28వ తేదీ పారో విమానాశ్రయానికి ప్రారంభోత్సవం జరిపినప్పటి చిత్రం. భూటాన్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి దాపో తమ్‌జీ జాగర్ (ఎడమవైపు నుండి ఐదవ వ్యక్తి), భారత వైమానికదళం ప్రధానాధికారి ఎయిర్ చీఫ్ మార్షల్ అర్జునసింగ్ (ఎడమ వైపు నుండి మూడవ వ్యక్తి) కూడా చిత్రంలో ఉన్నారు.

కాకూరెడ్డి సమితి ఉపాధ్యాయ సంఘం ఎన్నికలు

కామారెడ్డి, మార్చి 31

రాష్ట్రోపాధ్యాయ సంఘం కామారెడ్డి సమితిశాఖ సర్వసభ్య సమావేశం యీనెల 24న శ్రీఎ. ఎల్లయ్య అధ్యక్షతలో జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జరిగినది. అధ్యక్షులవారు ప్రారంభోపన్యాసములో సంఘం సాధించిన విజయాల గూర్చి తెలిపారు. శ్రీ జె. కొండల్ రావు వరిశీలకులుగా వ్యవహరించారు. కార్యదర్శి ఆర్థిక కార్యదర్శుల నివేదికలను సభవారు ఏకగ్రీవముగా ఆమోదించిరి. ఈ క్రింది సభ్యులు నూతన సంవత్సరమునకు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైరి.

అధ్యక్షులు శ్రీపి.వి. రాజు ఉపాధ్యక్షులు శ్రీబి. లక్ష్మీనారాయణ కార్యదర్శి శ్రీపి.ఆర్. లింగయ్య ఉప కార్యదర్శి శ్రీ ఆర్. రాజలింగయ్య ఆర్థిక కార్యదర్శి శ్రీపి. లింగయ్య.

ఆర్థిక సభ్యులు: శ్రీ జి. నర్సింహ్మారెడ్డి శ్రీవి. నర్సింహ్మారెడ్డి.

సహకారస్టోర్సుల నిర్వహణలో లోట్లు

సవరించడానికి కేంద్రం చర్యలు

న్యూఢిల్లీ, మార్చి 31

దేశంలో ప్రస్తుతం పని చేస్తున్న సహకార నాణా వస్తు విక్రయ శాలలకు భారత ప్రభుత్వం ఇంత వరకు 8 కోట్ల 81 లక్షల రూపాయల మేరకు ఆర్థిక సహాయం సమకూర్చింది.

గడచినజనవరి నెలాఖరుకు 4రినానా వస్తు విక్రయ శాలలు పనిచేస్తున్నాయి. ఆ నెలలో వాటిలో మొత్తం కోటి 82 లక్షల రూపాయల మేరకు విక్రయాలు జరిగాయి. రోజుకు సగటున 6 లక్షల 45 వేల రూపాయల మేరకు వీటిలో విక్రయాలున్నాయి.

వినియోగదారుల సహకార గ్రామాలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం పాటించిన తర్వాత అమలు జరిగే కార్యక్రమం క్రిందకు ఈ స్టోర్సులు తీసుకొని రాబడినాయి. 1966 లో రూపాయి మారకం విలువను తగ్గించిన సందర్భంలో, వస్తువుల ధరలు పెరగకుండా అరికట్టేందుకుగాను, ఈ చర్య తీసుకోబడినది.

స్టోర్సుల నిర్వహణలో లోటుపాటులు సరిదిద్దేందుకుగాను భారత ప్రభుత్వం అనేక చర్యలు సూచించింది.

సహకారస్టోర్సులు, వినియోగదారి వస్తు పరిశ్రమలు ప్రారంభించేట్టుగా ప్రోత్సహించటం జరుగుతున్నది. ఇందుకుగాను భారత ప్రభుత్వం ఆర్థిక సహాయం యివ్వగలదు. రొట్టెలు తయారు చేసే యంత్రాగారాలు యేర్పాటు చేయటానికి కూడా సహకార స్టోర్సులకు ఆర్థిక సహాయం లభించగలదు.

రాగి తీగెల అపహరణ

హైదరాబాద్, మార్చి 31

టెలికమ్యూనికేషన్ మార్గాలపై వేసిన రాగి తీగెలను, కొంద రెవరో చర్లపల్లి, కురుమర్తి, గాజువాడ, కావకుంట్ల, రామకృష్ణాపురం నారాయణఖేడ్ కాకినాడ, నిడదవోలు జడ్‌చెర్ల, చిలకలపూడి, ఉప్పుగూడ, ఉమ్దానగర్ లదగ్గర, 1968 మార్చి 18, 19, 21, 22, 23, 24, 26, తేదీలలో కత్తిరించి తీసుకుపోవడం వల్ల, రైల్వే కంట్రోళ్లకూ, దూరపు ఊళ్ల మధ్య కమ్యూనికేషన్ కదుపాయాలకూ, తీవ్రమైన అవరోధం ఏర్పడినట్లు ఆంధ్ర మండలం పోస్టుమాస్టర్ జనరల్ హైదరాబాద్‌లో తెలియ చేశారు.

హైవేస్‌శాఖ డ్రైవర్ల సమావేశం

హైదరాబాద్, మార్చి 31

రాష్ట్రహైవేస్ శాఖకు చెందిన డ్రైవర్ల సమావేశం ఇటీవల నాగార్జున సాగర్ వద్ద శ్రీ పి. లక్ష్మీదాస్ అధ్యక్షతన జరిగినది.

శ్రీయుతులు ధర్మభిక్షం, యం. కె. స్వామి, పి. సూర్యనారాయణ, రంగయ్య జాయింట్ ఈనూమాశంలో ప్రసంగించారు.

డ్రైవర్లను స్థిరంగా హోదా తగ్గించే వద్దతికి స్వస్తిచెప్పాలని తెలంగాణా ఆంధ్రలలో పనిచేసే సిబ్బందికి ఒకవిధమైన ఉద్యోగ నిబంధనలను రూపొందించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చెస్తూ ఒకతీర్మానాన్ని ఆమోదించారు.

బంగారాన్ని పసిగట్టే ఎలక్ట్రానిక్ సాధనాలు

లాస్‌ఎంజెల్స్, మార్చి 31 (ఎ.పి)

మామూలు రాళ్ళలో స్వర్ణ రేణువులను కనుగొని, వాటిని వేరుచేసే ఎలక్ట్రానిక్ సాధనాలు బంగారం కోసం, వెండికోసం ప్రపంచవ్యాప్తముగా జరిగే అన్వేషణ కార్యక్రమములో విప్లవాత్మకమైన మార్పులు తీసుకువస్తున్నాయి.

రోదసీ యుగ సాధనాల సహాయంతో ఇటీవలి కాలంలో పెద్ద బంగారం గనులు రెండింటిని, ఒక వెండి గనిని కనుగొన్నారు.

చంద్రమండలంపై కాలు పెట్టకండా అక్కడి నేలను గురించి పరిశోధనలు జరపడానికి ఉపయోగపడిన సాధనాలను అమెరికా, రష్యా, ఆఫ్రికా, ఆస్ట్రేలియాదేశాలు స్వర్ణి ఖనుల అన్వేషణకు వాడుకొంటున్నాయి.

రాయిని వేడిచేసినప్పుడు అందులోని రేణువులు ప్రసారంచేసే ఉష్ణం లేదాలను బట్టి ఆయా రేణువులు ఏ లోహాలైనదీ ఈ ఎలక్ట్రానిక్ పరికరాలు నిర్ణయిస్తాయి.

కొన్ని మైక్రానుల వ్యాసం మాత్రమే ఉన్న రేణువులను సైతం ఈ సాధనాలు పసిగట్టగలవు. మైక్రాను అంటే ఒక అంగుళంలో నాలుగుకోట్ల వంతు.

ఒంగోలు, నాగార్జునసాగర్ రైలు మార్గం నిర్మాణానికై ముఖ్యమంత్రి విజ్ఞప్తి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 31

ఒంగోలునుండి నాగార్జున సాగర్‌కు కొత్త రైలు మార్గం నిర్మించాలని ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి రైల్వే బోర్డుకు మరోసారి గట్టిగా విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రంలోని వ్యవసాయోత్పత్తుల సత్వర రవాణాకు యీ మార్గం ఎంతో అవసరమని ఆయన వివరించారు.

మౌలాలీ రైల్వేకాలనీ ఆంధ్రవంఘం సమ్మానానికి సమాధానం చెబుతూ ఆయన యీ విధంగా అన్నారు.

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డికి విద్యా మంత్రి శ్రీ టి. బి. రాజుపులుకు ఉగాది పర్వదినం సందర్భంగా గత శుక్రవారం మౌలాలీ రైల్వేకాలనీ ఆంధ్ర సంఘం సమ్మానం చేసినది. ముఖ్యమంత్రి యీ సందర్భంలో ఆంధ్ర సంఘం గ్రంథాలయానికి ప్రారంభోత్సవం చేశారు. హైదరాబాదు, సికింద్రాబాదు జంటనగరాలలో వున్న రైల్వే వుద్యోగుల సాంస్కృతిక సంఘాలన్నీ యీ వుత్సవంలో పాల్గొన్న, యిద్దరు అతిథులు పూలమాలలతో ముంచెత్తారు. దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజరు శ్రీ వి. టి. నారాయణన్ సమావేశాని కధ్యక్షత వహించారు. శ్రీ రాఘవులు సావెనీర్‌ను ఆవిష్కరించారు.

కాలనీలో నివసిస్తున్న రైల్వే ఉద్యోగుల సౌకర్యాల అభివృద్ధి విషయమైతను, తన ప్రభుత్వం వీలయినంత వరకు సహకరిస్తామని, రైల్వే యాజమాన్యం కూడా అదే మోస్తరుగా సాధన చేయగలదన్న ఆశాభావాన్ని శ్రీ బ్రహ్మానందరెడ్డి వెలిబుచ్చారు. ఆంధ్రప్రదేశ్‌లోని వివిధ కేంద్రాలనుండి వ్యావసాయిక ఉత్పత్తులను రవాణా చేయడానికి గాను యింకా హెచ్చు రైల్వే మార్గాలను ఆంధ్రప్రదేశ్‌లో నిర్మించవలసిన అవశ్యకత వున్నదని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. అదనపు రైలుమార్గాల నిర్మాణంద్వారా ఆంధ్రప్రదేశ్ అవసరాలే కాక యావద్భారత దేశ అవసరాలుకూడా చాలావరకు తీర్చబడతాయని ఆయనచెప్పారు. రైల్వేల ప్రస్తుత లోటు పరిస్థితిని విజయవంతంగా యెదుర్కొనుటకుగాను ప్రజా సహకారం అవసరమని, యిందువలన రైల్వేలు ప్రజలకు మెరుగైన సేవ చేయగలవని ఆయన పేర్కొన్నారు.

అంతకు ముందు శ్రీ నారాయణన్ తన ప్రసంగంలో గత రెండు యేళ్ళలోను యితర రాష్ట్రాలలో యెదుర్కొన్న ఆహార ధాన్యాల లోటును భర్తీ చేయడంలో ఆంధ్రరాష్ట్రం వహించిన కీలక పాత్రను గురించి పక్కాణించారు. ఈ ఆహార ధాన్యాల సత్వర రవాణాలో రైల్వేలు అత్యధిక ఉన్నత సాధన చేశాయని ఆయనపేర్కొన్నారు. మౌలాలీ రైల్వే కాలనీలో నివసిస్తున్న రైల్వే వుద్యోగుల సౌభాగ్యానికిగాను తోడ్పడటంలో ఆంధ్రసంఘం కృషిచేయగలదన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు.

తనకు జరిగిన సన్మానానికి శ్రీరాఘవులు కృతజ్ఞత తెలిపారు. మౌలాలీ రైల్వేకాలనీలో నివసిస్తున్న వారందరు ఆయురారోగ్య అభివృద్ధులతో సంతోషంగా వుండాలని ఆయన మనః పూర్వకంగా కాంక్షిస్తున్నట్లు చెప్పారు.

అటుపైన సాంస్కృతిక కార్యక్రమం జరిగింది.

కురేసియా గనులలో సమ్మె విరమణ

జబల్పూరు, మార్చి 31 (పి.టి.ఐ.)

నేషనల్ కోల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ నిర్వహణలోనికురేసియా బొగ్గు గనులలో గత 35 రోజులుగా 1500 మంది కార్మికులుచేస్తున్న సమ్మె నిన్న ముగిసినది.

కార్మికులకు, మేనేజ్‌మెంట్ ప్రతినిధులకు, మధ్య ఒక ఒప్పందం కుదిరినది.

వెనుకబడిన జాతులకు సౌకర్యాలకై నూతన మార్గాల అన్వేషణ

సుప్రీంకోర్టు తీర్పు దృష్ట్యా చర్యలకై విజ్ఞప్తి

(ఆంధ్రభూమి విశేషము)

హన్మకొండ, మార్చి 31

"వృత్తి, సాంకేతిక కళాశాలలలో వెనుకబడిన తరగతులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రత్యేకించిన "సీట్ల రిజర్వేషను" చెల్లనేరదని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు లోగడయిచ్చిన తీర్పును సుప్రీం కోర్టు ఖాయపరుస్తూ యిచ్చిన తీర్పు ఫలితంగా, ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఆలోచించిన విధంగా సాంఘికంగానూ, విద్యావిషయకంగానూ, వెనుకబడిన తనాన్ని నిర్ధారణ చేయుటకు వలయు ప్రాతిపదికలను స్పష్టంగా రూపొందించి ప్రాతిపదికల మేరకు నిర్ణయం కాబడిన వెనుకబడిన తరగతులకు వృత్తి, సాంకేతిక కళాశాలలలో సీట్ల రిజర్వేషను చేయుటతోపాటు, ప్రభుత్వ సర్వీసులలో కూడా కేటాయింపు చేయుటకు ఒక కమీషనును వెంటనే నిర్ణయించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమును శాసన సభ్యుడు శ్రీ ప్రగడ కోటయ్య అభ్యర్థించారు.

స్వాతంత్ర్యం సంపాదించి 20 సంవత్సరాలు గడచిపోయినప్పటికీ, మన సమాజములోగల తరతమ భేదాలు అంతరించకపోగా, పెరుగుతూఉన్నాయి ఉన్నవారు మరింత సంపన్నులుగాను, లేనివారు మరింత పేదలుగాను, తయారై ప్రజలలో తీవ్రమయిన అసంతృప్తి చెలరేగుచున్నది. ఇందుకు తమ ప్రభుత్వాలే బాధ్యతవహించకతప్పదు. యేదోకాలం జరుగుతున్నదన్న అభిప్రాయాన్ని విడనాడి, అధోగతిలో పడిపోయిన ప్రజలను పైకి లేవనెత్తడానికి ప్రభుత్వాలు చిత్తశుద్ధితో పూనుకోవాలి. అందుకై ఆంధ్రప్రదేశ్‌లో అప్పటి సంజీవయ్య ప్రభుత్వము వేసిన ప్రాతిపదికలన్నీ తారుమారైనాయి అని శ్రీ ప్రగడ కోటయ్య జారీచేసిన పత్రికా ప్రకటనలో వివరించారు.

అన్నివిధాలా వెనుకబడిన వర్గాలను ఆర్థికంగాను, సాంఘికంగాను, విద్యుత్‌విషయకంగాను చివరకు రాజకీయంగాను అభివృద్ధి చేయుటకు మన ప్రభుత్వాలు పూనుకొన్నప్పుడే మన ప్రజాస్వామికం సుస్థిరంగా వుండగలదు అని ఈ ప్రకటనలో చెప్పారు.

ఇజ్రాయిల్ జోర్డాన్ ఘర్షణలపట్ల జాన్సన్ విచారం

వాషింగ్టన్, మార్చి 31 (రాయిటర్)

మధ్యప్రాచ్యంలో తిరిగి పోరాటం చెలరేగడంపట్ల ప్రెసిడెంట్ జాన్సన్ విచారం ప్రకటించారు. ఇజ్రాయిల్–జోర్డాన్ దేశాలు చర్చలద్వారా యీ సమస్యను పరిష్కరించుకోవాలని పోరాటముద్వారా సమస్యా పరిష్కారం కాదని జాన్సన్ వైట్‌హౌస్ పత్రికా గోష్ఠిలో అన్నారు.

వర్తకుల శ్రేయస్సును విస్మరిస్తున్నదని వాణిజ్య సమాఖ్యపై విమర్శలు

న్యూఢిల్లీ, మార్చి 31 (యు.ఎన్.ఐ)

అఖిల భారత వాణిజ్య పారిశ్రామిక మండలుల సమాఖ్య వాణిజ్య వర్గాల ప్రయోజనాలను విస్మరిస్తున్నదని సమాఖ్య సమావేశంలో వాణిజ్యవర్గాల ప్రతినిధులు పెక్కు మంది నేడు విమర్శించారు.

"మార్పు చెందుతున్న ఆర్థికరంగంలో వాణిజ్య వర్గాల పాత్ర, సమస్యలు" అనే అంశంపై నేటి మధ్యాహ్నం రెండు గంటల సేపు జరిగిన చర్చలో వక్తలు పై విధంగా విమర్శించారు.

భారత వాణిజ్య పారిశ్రామిక మండలుల సమాఖ్య ఉత్పత్తి దారులు, పారిశ్రామిక వేత్తలకు సంబంధించిన విషయాలను మాత్రమే పట్టించు కొంటుందని వక్తలు ముఖ్యంగా ఆరోపించారు.

పారిశ్రామిక రంగం ప్రభుత్వంలో కుమ్మక్కయి, వాణిజ్య వర్గాలను అప్రతిష్ఠ పాలు చేస్తున్నారని ఒక వక్త అన్నారు.

ఆహార మండలాల పద్ధతిని ప్రభుత్వం రద్దు చేసే విధంగా ఒత్తిడి చేయడంలో సమాఖ్య మండి తమకు పూర్తి మద్దతు లభించడం లేదని ఆహారధాన్యాల వర్తకుల ప్రతినిధులు విమర్శించారు.

వదలి విరమణ చేస్తున్న అధ్యక్షుడు శ్రీ ఎల్. ఎస్. బిల్లా చర్చను ప్రారంభిస్తూ, ఆహార మండలాల పేరుతో దేశాన్ని కృతిమంగా విభజించడం జరిగినదనీ, ఈ పద్ధతిని తొలగించడం ముఖ్యావసరమనీ చెప్పారు. ప్రభుత్వ వాణిజ్య కార్పొరేషన్ ఆహార ధాన్యాల కార్పొరేషన్ వంటి ప్రభుత్వరంగం సంస్థలు పైగా ప్రైవేటురంగం వరిధిలోకి వెళ్ళుటనిశక్తున్నయని ఆయన అన్నారు.

ఇతర విల్లా ప్రసంగం వాణిజ్య వర్గాల ప్రతినిధులకు సంతృప్తి ఇవ్వలేదు సమాఖ్య ఉత్పత్తి దారులు, పారిశ్రామిక వేత్తల సమస్యలకు ఇస్తున్నంత మద్దతును తమ సమస్యలకు మాత్రం ఇవ్వడం లేదని వారు ఫిర్యాదు చేశారు.

నూతనాధ్యక్షుడు శ్రీ జి. ఎం. మోడి ఆ తర్వాత ప్రసంగిస్తూ, వాణిజ్య వర్గాలు సరిగా సంఘటితం, కాలేదనీ, ప్రస్తుత పరిస్థితికి కారణం వారికై ఉన్నదని అన్నారు.

వాణిజ్య వర్గాల ప్రయోజనాలను కాపాడే నిమిత్తం సమాఖ్యలో ప్రత్యేకంగా ఒక విభాగాన్ని ఏర్పాటు చేయాలని చర్చ సందర్భంలో ఒకరు సూచన చేసారు.

ఉత్పత్తిదారులు పారిశ్రామిక వేత్తలు పంపిణీ రంగంలో ప్రవేశించకుండా, ఆ పాధ్యతలను వాణిజ్య వర్గాలకు వదలి వేయాలని మరొకరు సూచించారు.

కుటుంబ నియంత్రణ కార్యక్రమాలపై సలహా సంఘం

న్యూఢిల్లీ, మార్చి 31

సాంఘిక సేవకులు, స్వచ్ఛంద సంస్థలు కుటుంబ నియంత్రణ కార్యక్రమాలు అమలు జరపడంలో ప్రముఖ పాత్ర వహించేలా చేయడానికి అనుసరించవలసిన పద్ధతులను గురించి ప్రభుత్వానికి సలహాలు ఇచ్చేందుకు ప్రత్యేక సంఘం ఏర్పాటు చేయాలని కేంద్ర ఆరోగ్య కుటుంబ నియంత్రణ, పట్టణ అభివృద్ధి శాఖ నిర్ణయించింది. ఈ శాఖ మంత్రి డాక్టర్ ఎస్. చంద్రశేఖర్ ఈ సలహా సంఘానికి అధ్యక్షులుగానూ, ఈ శాఖ ఉపమంత్రి శ్రీ బి. ఎస్. మూర్తి ఉపాధ్యక్షులుగానూ ఉంటారు. కుటుంబ నియంత్రణ వ్యవహారాల కమీషనరు డాక్టర్ దీపక్ భాటియా ఈ సంఘంలో సభ్యులుగానూ, కార్యదర్శిగానూ ఉంటారు.

బియ్యం మినహా మిగతా ధాన్యాలతో పోషకాహారం ఉత్పత్తి

వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థుల ఉద్యమం

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాదు, మార్చి 31

వరి ధాన్యం మినహా తతితర తృణ ధాన్యాలు, కాయ ధాన్యాలతో పోషక ఆహార పదార్థాలను తయారు చేసే కార్యక్రమాన్ని నిర్వహించడానికై రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయానికి చెందిన గృహ విజ్ఞాన శాస్త్రవిద్యార్థులు గ్రామీణ ప్రాంతాలకు వెళ్ళుతున్నారు.

గ్రామీణుల

వచ్చేఏడాదినుండి సమాచార ప్రసార ఉపగ్రహ సదుపాయం వినియోగానికి ఏర్పాటు

కేంద్ర కమ్యూనికేషన్లశాఖ సహాయ మంత్రి గుజ్రాల్ వెల్లడి

హైదరాబాద్, మార్చి 31 (పి.టి.ఐ.)

హిందూ మహాసముద్రంపై అంతరిక్షంలోగల వార్తాప్రసార ఉపగ్రహాన్ని భారతదేశం 1969 సంవత్సరం నుండి ప్రపంచంలోని ఇతర ప్రాంతాలకు వార్తలను ప్రసారం చేయడానికి వినియోగించుకుంటుందని కేంద్ర కమ్యూనికేషన్లశాఖ స్టేట్ మంత్రి శ్రీ ఐ. కె. గుజ్రాల్ నేడు ఇక్కడ చెప్పారు.

ఈ ఉపగ్రహానికి వార్తలు ప్రసారం చేసే కేంద్రాన్ని పూనా సమీపంలోని అర్వీవద్ద నెలకొల్పనున్నట్టు ఆయన తెలిపారు.

ఈ ఉపగ్రహాన్ని వినియోగించుకోనడం ప్రారంభించిన తరువాత మన దేశంలోని టెలిఫోన్ వాడకందార్లు నేరుగా టెలిఫోన్ ద్వారాలండన్‌లో ఉన్నవారితో సంభాషించ వచ్చునని ప్రపంచంలోని ఇతర భాగంలోని టెలివిజన్ కార్యక్రమాల గ్రహణకు మనదేశంనుండి ఇతర దేశాలకు ప్రసారానికి కూడా ఈ ఉపగ్రహం ఉపయోగపడుతుందని ఆయన నేడు ఇక్కడ పత్రికావిలేకరులకు చెప్పారు.

దేశంలోనిప్రాంతాలకు ఒక ప్రాంతానికి మరొక ప్రాంతానికి మధ్య వార్తా ప్రసారానికి ఉపయోగించే ఉపగ్రహం నెలకొల్పడంలో సహాయం చేయడానికి యునెస్కో పక్షాన నిపుణుల బృందం త్వరలో మన దేశానికి రానున్నదని శ్రీ గుజ్రాల్ చెప్పారు.

'రక్షాప్రదర్శన్' ప్రత్యేక రైలు

ఆంధ్రప్రదేశ్‌లో వివిధ నగరాలు సందర్శన

హైదరాబాద్ మార్చి 31

దక్షిణ భారతావనిలో పర్యటించాలనికై మద్రాసు రైల్వేస్టేషన్ నుంచి ఇవ్వరి 7వ తేదీన "రక్షా ప్రదర్శన్" ప్రత్యేక రైలు ఇప్పటికప్పుడే మద్రాసు శివరాష్ట్రాలలో అనేక నగరాలను సందర్శించింది. ఏప్రిల్ 18వ తేదీనుంచి ఆంధ్రప్రదేశ్‌లో దీని పర్యటన ప్రారంభమౌతుంది. ఆంధ్రప్రదేశ్‌లో ఇది ధర్మవరం, విజయవాడ, కర్నూలు, మహబూబ్‌నగర్, కాచిగూడా (హైదరాబాద్) నిజామాబాద్ సందర్శిస్తుంది.

ఆంధ్రప్రదేశ్‌లో పర్యటనా కార్యక్రమ వివరాలు:-కర్నూల్ జిల్లాలోని ధర్మవరం 14-4-68 నుంచి 16-4-68 వరకు; అనంతపూర్ జిల్లాలోని గుంతకల్లు 23-5-68 నుంచి 25-5-68 వరకు; కర్నూల్ జిల్లాలోని కర్నూల్ పట్టణం 27-5-68 నుంచి 30-5-68 వరకు; మహబూబ్‌నగర్ జిల్లాలోని మహబూబ్‌నగర్ 31-5-68 నుంచి 2-6-68 వరకు; హైదరాబాద్ జిల్లాలోని కాచిగూడా 4-6-68 నుంచి 7-6-68 వరకు; నిజామాబాద్ జిల్లాలోని నిజామాబాద్ 8-6-68 నుంచి 9-6-68 వరకు.

ఏప్రిల్ 17 నుంచి మే 22 వ తేదీ వరకు, ఈ మధ్యకాలంలో రక్షా ప్రదర్శన ప్రత్యేక రైలు మైసూర్ రాష్ట్రంలో పర్యటిస్తుంది.

ఆంధ్రప్రదేశ్, మైసూర్ రాష్ట్రాలలో పర్యటన కాలంలో ఈ ప్రదర్శనం మధ్యాహ్నం 3 గంటలనుంచి 7-30 గంటలవరకు తెరువబడుతుంది.

రాత్రి 8-30 నుంచి 9-30 గంటల వరకు సినిమా ప్రదర్శనాలు యేర్పాటు చేయబడుతాయి.

ప్రకటనలు, దృశ్య ప్రచారశాఖ డైరెక్టర్ కార్యాలయంవారు, రక్షణ మంత్రిత్వశాఖ సహకారంతో, "రక్షా ప్రదర్శన్" (రక్షణ విషయాల ప్రదర్శనం) ప్రత్యేక రైలులో యేర్పాటు చేశారు. ఈ రైలులో పదహారు పెట్టెలున్నాయి. రైల్వేలు వీటిని ఈప్రదర్శనం కొరకు ప్రత్యేకంగా తయారుచేశాయి. వీటిలో పది పెట్టెలలో ఈ ప్రదర్శనం యేర్పాటుచేయబడింది. రక్షణ విషయాలలో దేశం సంసిద్ధత గురించి గడిచిన రెండు దశాబ్దాలకాలంలోను వివిధ రంగాలలో దేశం సాధించిన ప్రగతిని గురించీ, ఈ ప్రదర్శనం సందర్శించినపుడు తెలియగలదు.

మందుగుండు సామగ్రి, ఆయుధాలే కాకుండా నమూనా విమానాలు, రాకెట్లు, టాంకులు, విమాన విధ్వంసక ఫిరంగులు మొదలైనవి కూడా దీనిలో ప్రదర్శించబడినాయి. ఇటీవలికాలంలో రక్షణ విషయాలలో భారతదేశ సంసిద్ధత గురించి గ్రహించటానికి సహాయపడే ఫొటో గ్రాఫులు, మ్యాపులు, చార్టులు మొదలైనవి కూడా దీనిలో ప్రదర్శించబడినాయి.

ఉస్మాన్‌గంజ్‌లో శ్రీరామనవమి ఉత్సవములు

హైదరాబాద్, మార్చి 31

ఏప్రిల్ 6, 7, 8 తేదీలలో ఉస్మాన్‌గంజ్‌లోని ధర్మశాల ఆవరణలో శ్రీ సీతారామ కళ్యాణమహోత్సవములు జరుగుతాయి. ఏప్రిల్ 7వ తేదీ ధార్మిక ఉపన్యాసములు, హిందుస్తానీ, కర్నాటక గాత్ర కచేరీలు, హరి కథలు శ్రీమద్రామాయణ కాలక్షేపం స్వామివారికి పూజలు జరుగుతాయి.

చిన్న పత్రికలకు అధిక సహాయం

ముద్రణాయంత్రాల దిగుమతి నిమిత్తం ప్రభుత్వసహాయం

న్యూఢిల్లీ, మార్చి 31

చిన్న పత్రికలకు, పక్ష, వార, మాస పత్రికలకు ముద్రణ యంత్రాలు ఇతర ప్రత్యక్ష సాధన సామగ్రులు విదేశాల నుంచి తెప్పించుకొనే విషయంలో ప్రభుత్వం ముందుముందు ఎక్కువ సహాయ సహకారాలు అందచేయగలదని ఇక్కడ జరిగిన రేడియో, సమాచారశాఖ శాలూకు పార్లమెంటు సభ్యుల కన్సల్టేటివ్ కమిటీలో సంప్రదింపుల సంఘ సమావేశంలో ఈ శాఖ మంత్రి శ్రీ కె.కె. షా తెలియచేశారు. చిన్న పత్రికల పరిశీలన సంఘం విదేశీమారక ద్రవ్యం కేటాయింపులలో సూరింట 50 వంతులు చిన్న వార్తా పత్రికలు, ఇతర పత్రికల అవసరాల నిమిత్తంప్రత్యేకించాలనిసిఫార్సుచేసింది. ఈ సిఫార్సును ప్రభుత్వం సిద్ధాంత రీత్యా ఆమోదించడం జరిగిందనీ, ఈ విధానం కట్టుదిట్టంగా అమలు జరుగగలదనీ శ్రీ షా ఇటీవల జరిగిన ఈ సమావేశంలో తెలియచేశారు. విదేశ వ్యవహారాలశాఖ శాలూకు ప్రచార కార్యక్రమాలుకూడా రేడియో, సమాచారశాఖ ద్వారా జరగాలని సభ్యులు కోరారు. పత్రికా ప్రతినిధులు, అభివృద్ధి పథకాలు అమలు జరుగుతున్న ప్రాంతాలను సందర్శించే నిమిత్తం ట్రేన్ ఇన్ఫర్మేషన్ బ్యూరో ఏర్పాట్లుచేస్తున్నదనీ, ప్రస్తుతం ఎక్కువగా వివిధ భాషలలో వస్తున్న చిన్న వార్తా పత్రికలు, వార, పక్ష, మాసపత్రికల ప్రతినిధులకే ఇటువంటి సౌకర్యం కల్పించడం జరుగుతున్నదని కూడా కేంద్రమంత్రి తెలియచేశారు.

బద్రీనాథ్, కేదారనాథ్ ఆలయాలపైహిమపాతం

శ్రీనగర్ మార్చి 31 (యు. ఎన్. ఐ)

బద్రీనాథ, కేదారనాథ మందిరాలు నేమకుండ్ హరి మందిరంపై ఆరు అడుగుల ఎత్తున మంచు ఉన్నదని అయితే ఇటీవల విపరీతంగా కురిసిన హిమపాతం వల్ల ఈ ఆలయాలకు నష్టమేమీ సంభవించలేదని నేడిక్కడికి అందిన సమాచారం తెలుపుతున్నది.

బద్రీనాథ్, కేదారనాథ్ మందిరాలపై మంచు ఏప్రిల్ మాసాంతం వరకు తొలగి పోతుందని, హేమకుండ్ లోని నిక్కుల ఆలయంపై మాత్రమే తొలగి పోతుందని భావిస్తున్నారు.

గుప్తకాశి, కేదారనాథ్, జోషిమఠంల మధ్య ఇప్పటికీ టెలిఫోన్ సంబంధాలు తిరిగి నెలకొనలేదు.

కరీంనగర్ టెలిఫోన్ ఎక్స్ఛేంజీలో నెలకొల్పిన మూడవ వందలైన్ల టెలిఫోన్ల బోర్డుకు ఆంధ్రా సర్కిల్ పోస్టుమాస్టర్ జనరల్ శ్రీ రామ్ చందాని మార్చి 26 వ తేదీ ప్రారంభోత్సవం జరిపినప్పటి దృశ్యం. చిత్రంలో ఎడమ వైపు ఉన్నారు జిల్లా కలెక్టర్ శ్రీ ఎల్. మాలకొండయ్య.

ద్రాక్ష సారా ఉత్పత్తికి నగరంలో ప్రయోగాత్మక ఫ్యాక్టరీస్థాపనకు యోచన

కేంద్ర సహాయమంత్రి షిండే ప్రకటన

హైదరాబాద్, మార్చి 31 (యు. ఎన్. ఐ; పి.టి. ఐ)

హైదరాబాద్‌లోనూ, మహారాష్ట్రలోనూ ద్రాక్షతండ్ల నుండి మద్యం తయారుచేయడానికి ప్రయోగాత్మకంగా ఫ్యాక్టరీలు నెలకొల్పడానికిగల అవకాశాలను పరిశీలిస్తున్నామని కేంద్ర ఆహార, వ్యవసాయశాఖల్లో స్టేట్ మంత్రి శ్రీ అన్నాసాహెబ్ షిండే నేడిక్కడ చెప్పారు. ఇటువంటి ఫ్యాక్టరీని స్థాపించి ప్రభుత్వం తోడ్పాటుతో ఇదివరకే కెంగుళూరులో నెలకొల్పామని ఆయన తెలియచేశారు.

మూడు రోజులనుండి ఇక్కడ ద్రాక్ష తోటల పెంపకం సమస్యలపై చర్చించిన గోష్ఠి ముగింపు సందర్భంగా ప్రసంగిస్తూ, ఎకరంలో 70వేల పౌనుల ద్రాక్షపండించి యావచ్ఛేదక రికార్డును అధిగమించినందుకు దక్షిణ భారత రాష్ట్రాలను ఆయన అభినందించారు. భారతదేశంలో సగటున ఎకరానికి 17వేల పౌనులు, ప్రపంచంలో సగటున 8,788 పౌనులు ద్రాక్ష పండుతున్నది.

హైదరాబాద్‌లో ఇప్పుడిప్పుడే నెలకొల్పిన కేంద్ర గిడ్డంగి ద్వారా సాధ్యమైనంత అధికంగా ప్రయోజనం పొందాలని ఆయన రాష్ట్రంలోని ద్రాక్షతోటల యజమానులను కోరారు. ఈ గిడ్డంగిలో 600 టన్నుల ద్రాక్షను నిలువ చేయవచ్చును.

ద్రాక్షపండ్లు యూరప్‌లో విరివిగా అమ్ముడు కావడానికి గల అవకాశాల దృష్ట్యా ద్రాక్ష ఎగుమతి సంస్థను ఏర్పాటుచేయాలని రాష్ట్ర ప్రభుత్వం తలపోస్తున్నదని ప్లానింగ్ మంత్రి శ్రీ కె. వి. నారాయణరెడ్డి చెప్పారు.

హైదరాబాద్ నుండి పంపిన ద్రాక్ష పండ్ల నుండి కేంద్ర ఆహార, సాంకేతిక పరిశోధనా సంస్థ రెండు మూడురకాల జాంలనీ, ఇతర మద్యాన్ని తయారు చేసినదని ద్రాక్షతోటల యజమానుల సమాధ్యక్షుడు శ్రీ మాలకొండారెడ్డి చెప్పారు.

ద్రాక్ష పండ్లను నిలువచేయడం గురించి ఇంకా పరిశోధన జరగాలని ఈ గోష్ఠి సిఫారుచేసినది. సహకార మార్కెటింగ్ సంఘాల ద్వారా ద్రాక్ష విక్రయం జరపాలని, పంట కోతకు ముందు, పంటకోత తరువాత అవలంబించవలసిన పద్ధతులను ప్రమాణీకరించాలని విమాన రవాణా చార్జీల రేట్లు తగ్గించాలని వ్యవసాయ విధానాలలో మార్పుద్వారా ఉత్పత్తివ్యయాన్ని తగ్గించాలని కూడా ఈ గోష్ఠి సిఫారుచేసినది.

లఘు పరిశ్రమలకు మరమ్మతులు, శిక్షణ సౌకర్యాల కల్పన

120 లక్షల ఖర్చుతో నగరంలో కేంద్రం స్థాపన

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 31

నగరానికి సమీపంలోని బాలానగర్‌లో ఐక్యరాజ్య సమితి తోడ్పాటుతో నెలకొల్పనున్న యంత్రపరికరాల కేంద్రం సుమారు మూడు సంవత్సరాలలో పని ప్రారంభిస్తుందని కేంద్ర పరిశ్రమల అభివృద్ధిశాఖ ఉపమంత్రి శ్రీ భానుప్రకాశ్ సింగ్ నేడిక్కడ ప్రకటించారు. యంత్ర పరికరాలను రూపొందించి, నిర్మించే వారికి శిక్షణ కూడా ఇచ్చే ఈ కర్మాగారం కోసం రాష్ట్రప్రభుత్వం 15 ఎకరాల స్థలం ఇచ్చినది. భవనాలు వగైరాల నిర్మాణాలకోసం కేంద్ర ప్రభుత్వం ఈ సంవత్సరం మూడు లక్షల రూపాయలు మంజూరు చేసినది. ఈ కర్మాగారానికి 1.20 కోట్ల రూపాయలు అవసరమవుతాయి. వీటిలో నగర ఐక్యరాజ్య సమితి, మిగతా సగం కేంద్ర ప్రభుత్వం ఇస్తాయి.

డెల్టా జిల్లాలలో చిన్నపరిశ్రమల స్థాపనోద్యమం

శ్రీ భానుప్రకాశ్ సింగ్ విలేకరులతో మాట్లాడుతూ నగరంలో ముఖ్యమంత్రితోనూ, రాష్ట్ర పరిశ్రమలశాఖ మంత్రితోను మాట్లాడానని చెప్పారు. డెల్టా జిల్లాలలో పెక్కు చిన్నతరహా పరిశ్రమలు, ప్రత్యేకంగా వ్యవసాయ సంబంధమైన పరిశ్రమలు నెలకొల్పడానికి చాలా అవకాశాలున్నాయని, ఆ ప్రాంతంలో పెట్టుబడికూడా విరివిగాలభిస్తుందని ముఖ్యమంత్రిచెప్పారని ఆయన అన్నారు.

ఈ జిల్లాలలో చిన్న పరిశ్రమల స్థాపనోద్యమం ప్రారంభించడానికి ముఖ్యమంత్రి అంగీకరించారని, ఈ ఉద్యమం ప్రారంభించవలసిన తేదీని తరువాత నిర్ణయిస్తామని శ్రీ సింగ్ చెప్పారు.

శ్రీ సింగ్ నేటి మధ్యాహ్నం ఢిల్లీకి వెళ్ళిపోయారు.

అలియాబాద్ రెడ్డిజన సంఘం ఎన్నికలు

హైదరాబాద్, మార్చి 31

అలియాబాదులోని రెడ్డిజన సంఘం ఎన్నికలు ఉగాది నాడు జరిగినవి. సంఘ సర్వసభ్య సమావేశానికి శ్రీ కె. లక్ష్మారెడ్డి అధ్యక్షత వహించారు.

అధ్యక్షులుగా శ్రీ రెడ్డి బిట్టారెడ్డి, ఉపాధ్యక్షులుగా శ్రీ టి. నారాయణరెడ్డి, కార్యదర్శిగా శ్రీ బి. మాధవరెడ్డి, సహాయ కార్యదర్శిగా శ్రీ ఎ. పుల్లారెడ్డి, కోశాధ్యక్షులుగా శ్రీ బి. బాలకృష్ణారెడ్డి ఎన్నికైనారు. మరో 18 మంది కార్యవర్గ సభ్యులను ఎన్నుకొన్నారు.

విశాఖపట్టణం రేవు నిర్వహణ వ్యవహారాల సంఘం

నలుగురు కొత్త సభ్యుల నియామకం

న్యూఢిల్లీ, మార్చి 31

విశాఖపట్టణం రేవు నిర్వహణ వ్యవహారాల సంఘంలో కొత్తగా నలుగురు సభ్యులను నియమించారు. వీరు 1968 ఏప్రిల్ 1వ తేదీనుంచి రెండు సంవత్సరాలపాటు సభ్యులుగా ఉంటారు. వారి పేర్లు ఇవి: శ్రీ ఎస్.ఎ. పాట్సన్ విశాఖపట్టణం వాణిజ్య వ్యవహారాల మండలి శ్రీ కె. ఎస్. దత్, ఆంధ్రప్రదేశ్ వాణిజ్య, పారిశ్రామిక వ్యవహారాల మండలుల సమాఖ్య శ్రీ వి.వి. రావు విశాఖపట్టణం సౌకాణివాణిజ్య ప్రతినిధుల సంఘం శ్రీ జి.ఎస్.ఎస్. రాజు విశాఖపట్టణం పురపాలక సంఘం.

అయూబ్ అనంతరం పాక్ నాయకత్వానికి ఘర్షణ ప్రారంభం

న్యూఢిల్లీ మార్చి 31 (యు.ఎన్.ఐ.)

పాకిస్తాన్‌లో రాజకీయ పరిస్థితి పైకి ప్రశాంతంగానే కన్పిస్తున్నా అయూబ్ అనంతరం రాజ్యాధికారం చేజిక్కించుకోవడానికి వివిధశక్తులు అంతరంగికంగా గట్టిగానే పెనుగులాడుతున్నాయి.

పాకిస్తాన్ అధ్యక్షతకోసం ప్రయత్నిస్తున్న వ్యక్తులు ఇంతకాలం కూర్చు పాకిస్తాన్ మీద వారల్లా ఇప్పుడు తమ దృష్టిని పశ్చిమ పాకిస్తాన్‌మీదికి మళ్ళించారు. "ఆగ్రతిలకుట్ర" పట్ల పాకిస్తాన్ ప్రభుత్వం తీవ్రవైఖరి అవలంబించడం అందుకు కారణం.

పశ్చిమ పాకిస్తాన్ నాయకులు కేవలం తమ ప్రాంతంమీద మాత్రమే అభిమానం చూపడంవల్ల తూర్పు పాకిస్తాన్ ప్రజలు తమనాయకులకు అవకాశం లభించాలని ఆడగడానికి వారి తీసింది.

అవామీ పార్టీ నాయకుడైన ముజీబుర్ రహ్మాన్‌ను జైలునుండి విడుదల చేయాలని, బహిరంగ విచారణ జరిపించాలని కోరుతున్నారు. మాజీప్రధాని మహమ్మదలీ చౌదరీ, ముంతాజ్ దౌల్తానా మొదలైన నాయకులకు తూర్పు పాకిస్తాన్‌లో ఈ మధ్య వత్తిడి లేకుండా పోయింది.

అధ్యక్ష పదవికోసం ప్రయత్నించే వాళ్ళందరికీ పశ్చిమ పాకిస్తానే కొంత స్వేచ్ఛగా ప్రచారం సాగించుకోవడానికి అనువుగా ఉంది.

మాజీ విదేశాంగమంత్రి జుల్ఫికార్ అలీఖాన్ భుట్టోకు కాగా ప్రచారం లభిస్తున్నది.

సమాజ నియంత్రణ సాకుతో సిబ్బంది హక్కుల అపహరణ

కేంద్ర బిల్లుపట్ల వరంగల్ బ్యాంకుల ఉద్యోగుల విరసన

వరంగల్, మార్చి 31

బ్యాంకులపై సమాజ నియంత్రణ సాకుతో బ్యాంకు సిబ్బంది కనీస హక్కులను నీరుగార్చడానికై ప్రభుత్వంచేస్తున్న యత్నాన్ని వరంగల్ బ్యాంకుల ఉద్యోగులు తీవ్రంగా నిరసించారు.

గత మంగళవారంనాడు స్థానికంగా గల అన్ని బ్యాంకుల సిబ్బంది సమావేశమై ఆమోదించిన తీర్మానంలో ప్రభుత్వం చర్యపట్ల తీవ్రనిరసన వ్యక్తం చేసారు. ప్రభుత్వ అప్రజాస్వామికచర్యను అన్ని బ్యాంకుల సిబ్బంది సంఘటితమై పరిశీలించడానికి కృత నిశ్చయంతో ఉన్నట్టు ఈ తీర్మానంలో ప్రకటించారు.

బ్యాంకులనుంచెంటనేజాతీయం చేయాలని జాతీయవిస్తృత సంప్రదింపు దృష్ట్యా ఈ చర్య అవసరమనీ, ఈ సమావేశంలో ఆమోదించిన మరొక తీర్మానంలో ప్రకటించారు.

ఈ సమావేశానికి శ్రీ డి. సుబ్రహ్మణ్యం అధ్యక్షతవహించారు. ప్రముఖ రచయిత శ్రీ పాముల పర్తి సదాశివరావు సిబ్బంది సంఘ నాయకులు ఈ సభలో ప్రసంగించారు.

బ్యాంకుల సమాజ నియంత్రణ పేరుతో సిబ్బంది కనీస హక్కులను అపహరించడానికై జరుగుతున్న యత్నాన్ని వక్తలు నిరసించారు. ప్రదర్శనలు జరుపుకునే హక్కు కూడా లేకుండా చేయడం ప్రజాస్వామ్య విరుద్ధమయిన చర్యఅనీ, ఈ చర్య మధ్యపాల కవర్గ నియంతృత్వ ధోరణినే సూచిస్తుందని అన్నారు.

భద్రాచలంలో శ్రీరామనవమిఉత్సవాల సన్నాహాలు

(ఆంధ్రభూమి విలేకరి)

భద్రాచలం మార్చి 31

భద్రాచలం సబ్ డివిజన్ ఉత్సవాల కమిటీకి చెందిన ఐదు ఉప కమిటీలు, రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ అధ్యక్షతన యిచ్చట సమావేశమై శ్రీరామనవమి సందర్భంలోయిచ్చటకు వచ్చే యాత్రికులకు కల్పించేసౌకర్యాల గురించి చర్చించారు.

పండుగ సందర్భంలో అనేకరెట్లు ఆర్థిక వ్యయం దృష్ట్యా కళ్యాణం సమయంలో కళ్యాణమంటపంలోని ప్రత్యేకించ బడినస్థలాలను రూపాయలు 116 రూపాయలు 10 రూపాయలు కనుపరిశాల ద్వారా యిచ్చుటకు కమిటీ నిర్ణయించింది. ప్రత్యేకస్థలాలను కోరువారు ముందుగా కమిటీ అధ్యక్షులు, స్థానిక రెవెన్యూ డివిజనలు ఆఫీసరు శ్రీ అచ్చన్న కి వ్రాసి తమ స్థలాలను నిర్ణయించుకోవలసి ఉంటుంది.

గడచిన పండుగలలో కాకుండా యీసారి భద్రాచలంలో యిన్ని అన్నిసత్రాలుయాత్రికులకు మాత్రమేప్రత్యేకించి బడినట్లున్నను, ప్రభుత్వోద్యోగులకు వేరే చోట్లలో ఏర్పాట్లు తరుపు వలసిందిగా కమిటీ నిర్ణయించింది.

గుజరాత్ చమురుశుద్ధి కర్మాగారానికి బహుమతి

న్యూఢిల్లీ, మార్చి 31

1967 ఆగస్ట్ 30 నుంచి 1967 నవంబర్ 28 వరకు, పనికి భంగం కల్గించే ప్రమాదం ఏదీ జరుగకుండా పని సాగించినందుకు గాను ఎకోడాలోని గుజరాత్ చమురుశుద్ధి కర్మాగారానికి చిహ్నాలోని భద్రతా విషయాల జాతీయమండలి వారిచ్చే బహుమతి లభించింది. ఇలాంటి బహుమతిని ఈ కర్మాగారం గెలుచుకోవడం ఇది వరుసగా రెండవసారి. ఆ మూడు నెలల కాలంలోనూ, ఒక మనిషి ఒక గంటలో చేసే పనికి 12 లక్షల 20 వేల రెట్ల పని ఈ కర్మాగారంలో జరిగింది. జాతీయ యోగ్యతా పత్రం బహుమతి రూ. 2,500లు కూడా ఈ కర్మాగారానికి లభించింది.

బోకారో ఫ్యాక్టరీకి 6 న శంకుస్థాపన

న్యూఢిల్లీ, మార్చి 31 (పి. టి. ఐ)

బోకారో ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణానికి ఈ నెల 6 వ తేదీన బీహార్ రాష్ట్రం హజారీబాగ్ జిల్లాలోని బోకారోవద్ద ప్రధాని ఇందిరాగాంధీ ప్రారంభోత్సవం జరుపుతారు.

పబ్లిక్ నోటీస్

సికింద్రాబాద్ కంటోన్మెంట్ (సివిల్ ప్రాంతం) లోని ప్రత్యేకించిన రాష్ట్ర గ్రామాలతోవున్న అన్ని శవనాలు, స్థలాలకు, మూడు సంవత్సరాల కొరకు పర్యాయం అసెస్‌మెంటు మార్చి తయారు చేయబడినదని కంటోన్మెంట్ 1924 చట్టం 67 సెక్షన్ నిబంధన ప్రకారం ఇందు మూలమున ప్రజలకు తెలియచేయడ మైనది.

2. పదకు జాబితాను: సికింద్రాబాద్ కంటోన్మెంట్ కార్యాలయంలో 1-4-68 నుండి 1-5-68 వరకు తనిఖీకొరకు ఉంచబడింది. పై జాబితాలో చేర్చబడిన యజమాని, కౌలుదారు, ఆక్రమిత దారు స్వయంగావచ్చి పని రోజుల్లో ఉదయం 10-00 గంటలనుండి 5-00 గంటల మధ్యచూచుకోవచ్చును.

3. పైన తెల్పిన పన్నుల జాబితాలో చేర్చిన వాల్యుయేషన్లు అసెస్‌మెంట్లు 1-5-68వ తేదీ తర్వాత పరిశీలించబడుననియూ మరియు అన్ని సందర్భాల్లో మొదటి పర్యాయం పన్ను విధించుట లేదా అసెస్‌మెంటు హెచ్చింపుట గురించి యజమానికి, కౌలుదారుకు, ఆక్రమిత దారుకు వ్రాతపూర్వకంగా నోటీసు యివ్వబడుననికూడా సికింద్రాబాదు కంటోన్మెంటు బోర్డు కంటోన్మెంట్స్ 1924 చట్టం 88 మాత్రప్రకారం ప్రజలకు తెలుపనైనది.

4. వాల్యుయేషన్, అసెస్‌మెంట్‌కు పదయినా అభ్యంతరం వుండేయెడల 1-5-68 తేదీ సాయంత్రం 5-00 గంటల లోపు కంటోన్మెంటుకు తెలియపరుస్తూ వివిధంగా వాల్యుయేషన్, అసెస్‌మెంట్ వివాదమయినదోపేర్కొనవలెను. 30 రోజుల గడువు పూర్తయిన తర్వాత అభ్యంతరాలు రానియెడల నోటీసు ఇచ్చిన తేదీనుండి పరిశీలించబడును.

ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్,
సికింద్రాబాద్ కంటోన్మెంట్
(ఆంధ్రప్రదేశ్ సింగ్)

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (రవాణా శాఖ)

రీకాల్-టెండర్ నోటీసు

(1) సియాసత్ (ఉర్దు) (2) ఆంధ్రభూమి (తెలుగు) (3) దక్కన్ క్రానికల్ (ఇంగ్లీషు స్థానిక దిన పత్రికలలో ప్రచురించిన ప్రకటనలో 1968-69 సంవత్సరానికి మున్సిపల్ వాహనములకు కోరబడిన విడిభాగాలు సరఫరాకు (నాలుగు వందల రూపాయలు) రూ. 400/- ధరావతుతో సీల్డు టెండర్లు కోరబడి యుండెను. పైన పేర్కొన్న ప్రకటనకు ఒకే ఒక టెండరు వచ్చినది. సమాధానం తక్కువగా వున్నందున, ఇతర ప్రముఖ కంపెనీలమంది కూడా పోటీరేటు లాభాన్ని కార్పొరేషన్ వారు కలిగి యుండుటకుగాను, మున్సిపల్ కార్పొరేషన్ హైదరాబాద్ డివిజన్‌కు చెందిన మున్సిపల్ వాహనములకు కోరబడిన విడిభాగముల సరఫరాకు కొత్త టెండర్లు కోరుచున్నారు. ధరావతు డిపాజిట్ లేకుండా పంచే టెండర్లు పూర్తిగా నిరాకరించబడును. కోరబడిన విడిభాగాలు మరియు టెండర్ నిబంధనల జాబితాను, 8-4-68 వరకు అన్ని పనిరోజుల్లో ఆఫీసు రూ. 5/- నగదు చెల్లించి దారుల్ షఫా హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని విభాగపు కార్యాలయంలోవున్న మున్సిపల్ ట్రెజరీనుండి పొందవచ్చును. యీపైకం ఎట్టి పరిస్థితుల్లోను తిరిగి చెల్లించరు. పేర్కొన్నట్టి ఫారాలు తయారీకి అన్ని వస్తువులతో రేటు వుండవలెను. టెండరుదారు ఉన్న టెండరు వెంట ఇన్‌కంటాక్స్, సేల్స్‌టాక్స్ క్లియరన్స్ సర్టిఫికెట్లుజతపరుచవలెను.

టెండర్లు దిగువ తెల్పిన వారికి 10-4-68 మధ్యాహ్నం 2-00 గంటలలోపు సీలు కవర్లలో అందజేయవలెను వీలయ్యే యెడల టెండర్లు అదేరోజు, టెండర్లు, లేదా వారి ప్రతినిధులు, లేదా ఆమోదిత ఏజంట్ల సమక్షంలో దారుల్ షఫా మున్సిపల్ కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలోని డైరెక్టర్ డివిజన్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్‌చే తెరువబడును.

ఏమైన ఇతరవివరాలు, మెకానికల్ ఇంజినీర్ కార్యాలయం, హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌నుండి అన్ని పనిరోజుల్లో ఆఫీసు వేళలలో పొందవచ్చును. పరిశీలనా చూపక పక్షైన లేదా అన్ని టెండర్లు అంగీకరించుట, లేదా నిరాకరించుటకు స్థాయీ సంఘం వారు హక్కు గలిగి యున్నారు.

ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్
డైరెక్టర్ డివిజన్, అసిస్టాంట్ రవాణాశాఖ
ఎమ్. సి. హెచ్.
(కె.ఎన్. వెంకటాచార్,
బి. ఎస్. సి, బి. ఇ. ఎ. ఎమ్. ఐ. ఇ.

భీమగల్ హైస్కూల్ వార్షికోత్సవము

భీమగల్, మార్చి 31

నిజామాబాద్ జిల్లా భీమగల్లులోస్థానిక ఉన్నత పాఠశాల వార్షికోత్సవము గత బుధవారంనాడు జరిగినది ఈసందర్భంలో జరిగే ఉత్సవములో ముఖ్యఅతిథులుగా నిజామాబాదు జిల్లాకలెక్టరు శ్రీ టి. ఎల్. శంకర్, జిల్లాపరిషత్తుఅధ్యక్షులు శ్రీ కె. ఆర్. రాజారెడ్డి, లోక్‌సభ సభ్యులు శ్రీ నారాయణరెడ్డి మరియు జిల్లాశాఖాధికారి శ్రీ శాంసన్ రామకృష్ణ మున్నగు జిల్లాఉన్నతోద్యోగులు పెక్కుమంది పాల్గొన్నారు.

పాఠశాల పైన్యుల్లో విద్యార్థులు ఏర్పాటు చేసినపైన్సు ప్రదర్శనకు జిల్లా కలెక్టర్ ప్రారంభోత్సవము గావించిరి. సభకు జిల్లాపరిషత్ అధ్యక్షులు శ్రీ కె. ఆర్. రాజారెడ్డి అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథులకు పాఠశాలవైపు నుండి శ్రీయస్. లింగాద్రి, తెలుగుపండితులు సన్మానపత్రము సమర్పించారు. పాఠశాల ప్రధానాధ్యాపకులు శ్రీ ఎస్. రమణయ్య, తమ పాఠశాల వార్షికనివేదికను సమర్పించిరి. లోక్‌సభ సభ్యులు శ్రీ నారాయణరెడ్డి పాఠశాల విద్యార్థులపక్షిక తృతీయ సంచికను ఆవిష్కరించారు. ఈసందర్భంలో నిర్వహించిన వారి బర్త్‌డే మెంటులోగెలచినవిద్యార్థి విజేతలకు జిల్లాకలెక్టర్ బహుమతి ప్రదానము గావించిరి. పంచాయితీ సమితి అధ్యక్షులు శ్రీ కె.ఆర్.గోవిందరెడ్డి ఈసభలో ప్రసంగించారు. అనంతరము పాఠశాలసహాయఉపాధ్యాయులు శ్రీ యస్. వీరేశం కృతజ్ఞతాభివందనములు సమర్పించిరి.

ఎగుమతి సుంకం రద్దుకై వాణిజ్య మండలుల సమాఖ్య విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మార్చి 31 (పి. టి. ఐ)

ఎగుమతి సుంకాలు రద్దుచేయాలని కోరుతూ భారత వాణిజ్య పరిశ్రమల మండలుల సమాఖ్య తీర్మానించింది.

ఎగుమతిచేసే వస్తువులధరలు పెరిగే అవకాశం ఉన్నఅన్ని సరకులపైనా పన్నుల మినహాయించాలని కూడా కోరారు.

ఎగుమతులను ప్రోత్సహించడానికై ఒక దిశసూత్ర కార్యక్రమాన్ని ప్రభుత్వానికి సూచించారు. ఎగుమతులకు దిగుమతులకు ముడిపెట్టాలని కొత్త వస్తువుల ఎగుమతులను ప్రోత్సహించాలని కూడా యీతీర్మానంలో కోరారు.

వాణిజ్య మండలుల సమాఖ్యవార్షిక సమావేశాల సందర్భంలో ప్రవేశపెట్టిన యీ తీర్మానంపై సుమారు డజను మంది ప్రముఖ పారిశ్రామిక వేత్తలు ప్రసంగించారు.

ఏప్రిల్ 23 నుండి పత్రికా సిబ్బంది నిరవధిక సమ్మె

వేజ్‌బోర్డు సిఫార్సుల అమలుకై దేశవ్యాప్త ఆందోళనకు నిర్ణయం

కలకత్తా, మార్చి 31 (యు.ఎన్.ఐ)

దేశంలో పత్రికలలో పనిచేసే జర్నలిస్టు సిబ్బంది జర్నలిస్టేతర సిబ్బంది ఏప్రిల్ 23వ తేదీన నిరవధిక సమ్మె ప్రారంభిస్తారు.

జర్నలిస్టుల వేజ్‌బోర్డు సిఫార్సుల జర్నలిస్టేతర సిబ్బంది వేజ్‌బోర్డు సిఫార్సులు అమలు సాధించడానికై ఈ సమ్మె ప్రారంభిస్తున్నారు.

పత్రికలలో పనిచేసే అన్నిరకాల సిబ్బంది సంఘాల సమన్వయ సంఘం నేడు ఇక్కడ సమావేశమై పై విధంగా నిర్ణయించింది.

నల్ల బ్యాడ్జీలు ధరించి పత్రికా కార్యాలయాల ఎదుట ప్రదర్శనలు సభలు జరుపడం ద్వారా 16వ తేదీనుండి కోర్టుల్లో వారం జరపాలని పత్రికల సిబ్బందికి ఈ సమన్వయ సంఘం పిలుపు ఇచ్చినది.

క్రాంతిదళ్ కార్యవర్గ సమావేశం

పాట్నా, మార్చి 31 (పిటిఐ)

భారతీయ క్రాంతిదళ్ జాతీయ కార్యవర్గ సమావేశం ఈనెల 7 నుండి ఢిల్లీలో జరుగుతుంది.

లైఫ్ ఇన్సూరెన్సు కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

(లైఫ్ ఇన్సూరెన్సు కార్పొరేషన్ 19వరిచట్టం ప్రకారం స్థాపించింది)

హైదరాబాద్ డివిజనల్ ఆఫీసు

మార్చి; శ్రీఎఫ్ ఎల్. టి. ఎల్.టి. మన్‌పింగ్‌పునియా 1, రన్‌వీర్ భవన్ భోఫ్‌సానిరోడ్, జోర్‌పూర్‌వారి జీవితంపై యిచ్చిన జీవితబీమా పాలసీ నెం: 12709117 రు పోయినదని తెలియచ్చింది. ప్రకటన తేదీ నుండి ఒకనెలలోగా. అభ్యంతరాలు రానియెడల డూప్లికేట్ పాలసీ యివ్వబడును.

(సం) ఎన్. హోమ్‌జ
డివిజనల్ మేనేజర్.

స్థలం: హైదరాబాద్.
తేదీ: 1-4-1968.

(R-4393)

1968లో మీ అదృష్టము

మీకు సంవత్సరం పొడుగు. మీదిరుగా మీయిష్టం ప్రకారం ఒక పోస్టు కార్డు రాసిన ఒక పోస్టు కార్డు రాసిన ఒక పోస్టు కార్డు రాసిన

నేడే చూడండి! నేడే చూడండి!!

వి. ఆర్. ఫిలిమ్స్

నయా దౌర్

దిలీప్‌కుమార్, వైజయంతిమాల

సంగీతం: ఎ. ఆర్. నయ్యర్

కల్పన-ప్రాగాటూల్స్ ఎదుట నికిందరాబాద్

రోజూ 3 ఆటలు: 3-00, 6-15, 9-30

నేడే చూడండి! నేడే చూడండి!!

అన్నపూర్ణ వారి

ఆత్మగౌరవం

నిర్మాత: డి. మధుసూదనరావు

దర్శకత్వం: ఆదుర్తి సుబ్బారావు

తా॥ నాగేశ్వరరావు, గుమ్మడి, రేలంగి, కాంచన, రాజశ్రీ వగైరా

అంబికా-నికిందరాబాద్

రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30

—సవయుగ

నేడే చూడండి! నేడే చూడండి!!

శ్రీ నాగేశ్వరరావు సమర్పిస్తున్న

మనుపిక్చర్స్

మంచి కుటుంబం

దర్శకత్వం: వి. మధుసూదనరావు నిర్మాత: వి. మల్లికార్జునరావు

బసంత్-హైద్రాబాద్ రాజేశ్వర్-నికిందరాబాద్

రోజూ 3 ఆటలు: 3-00 6-00. 9-30

శ్రీ దుర్గా కామందిర్ ఆశోక్ వెంకటలక్ష్మి

వరంగల్ నిజామాబాద్ ఖమ్మంమెట్ట

నేడే చూడండి! నేడే చూడండి!!

సదరన్ మూవీటోన్ సమర్పిస్తున్న

కె.ఎస్.ఆర్. వారి

నీతి అరుంధతి

మనోహర్-నికిందరాబాద్

రోజూ 3 ఆటలు: 2-45, 6-30, 9-30

—శ్రీధర్ మూవీస్ రిలీజ్

పద్మశ్రీ యన్. టి. రామారావు నటించిన

నిలువు దోపిడీ

అప్సర-లాల్‌బజార్ — —సంగీత

రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30

—దివ్యదత్త రిలీజ్

Printed by K. R. Pattabhiram, B.A., for the Proprietors of the Deccan Chronicle Press, 56, Sarojini Devi Road, Secunderabad Managing Editor & Publisher: K. R. Nandagopal L.M.E. E. Editor: Gora Sastry.

ఇజ్రాయిల్‌కు ఆయుధ సరఫరాలపై ఆంక్షలకు జోర్డాన్ విజ్ఞప్తి

భద్రతామండలి సమావేశం తిరిగి వాయిదా

అక్యరాజ్యసమితి, న్యూయార్క్, మార్చి 31 (పి.టి.ఐ)

ఇజ్రాయిల్‌కు ఆయుధసరఫరాలపై ఆంక్షలు విధించాలని జోర్డాన్ భద్రతా మండలిలో కోరినది. అయితే జోర్డాన్‌కు ప్రధానంగా ఆయుధాలు సరఫరా చేస్తున్న అమెరికా యీ ప్రతిపాదనను అంగీకరించలేదు.

జోర్డాన్ అభ్యర్థనను రష్యా, హంగెరీ, అల్జీరియా బలపరిచాయి. పశ్చిమాసియాలో తిరిగి యుద్ధజ్వాలలు రగులుకోవడంపై చర్చకు సమావేశమైన భద్రతామండలి ఒక నిర్ణయం గైకొనకుండానే సభ్యుల లోపాయికారీ చర్చలకు అవకాశం కల్పిస్తూ తిరిగివాయిదా పడినది.

సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ నిన్నేదిక సమర్పిస్తూ జోర్డాన్ ఇజ్రాయిల్ సరిహద్దులలో సమితి పరిశీలకులు లేరనే విషయం గమనించాలని, ఈ రంగంలో సమితి పరిశీలకులను పర్యాటు చేయడంవల్ల అక్కడి యథార్థ పరిస్థితులను మండలికి నివేదించడానికి, సంఘర్షణలు పోరాటం చెలరేగకుండా నివారించడానికి దోహదం కాగలదని వివరించారు.

అమెరికా ప్రతినిధి గోల్డ్‌బర్గ్ యీ సంఘటనలపట్ల ఆందోళన వ్యక్తం చేసారు.

ఇజ్రాయిల్ ఆక్రమణ క్రింద ఉన్న అరబ్ ప్రాంతాలలో అరబ్బులు హింసా చర్యలకు స్వస్తి చెప్పించాలని లేని పక్షంలో అందుకుగాను ఇజ్రాయిల్ తగు చర్యలు గైకొనవలసి ఉంటుందని ఇజ్రాయిల్ ప్రతినిధి మొండిగా వాదించారు.

ఇందిరాగాంధీ విమర్శ

(1వ పేజీ తరువాయి)

కొందరు రెచ్చగొడుతున్న ఈ కలహాల సమస్యను పరిష్కరించడం మరింత కష్టసాధ్యం.

రాజకీయంగా మేము అత్యంతక్లిష్ట దశలో ఉన్నాము. ఒకవిధంగా ఇది ప్రజాస్వామ్యానికి పరీక్షాసమయం. ఇది సంధిదశ. ఇది కొనసాగినంతకాలం కష్టభరితమైనసమయంగానే ఉంటుంది అయితే చివరకు దీనినుండి మరింత శక్తివంతంగా ఆవిర్భవించగలమనే ఆశిస్తున్నాను. నానారకాల వారి మిశ్రమ మంత్రివర్గాలంతా ఏమిటో ప్రజలిప్పటికే అనుభవంద్వారా గ్రహించారు. ఎన్నికలు ముగిసినప్పుడు ప్రజలు వ్యక్తపరచిన అభిప్రాయాలకు నేను వారి దృక్పథానికి చేరువ ఉన్నది.

వియత్నామ్ యుద్ధ విషయంలో మా అభిప్రాయాలు లోకవిదితం అధ్యక్షుడు టిటోతో పరిభవిస్తున్నాము. శాంతి సాధనకు ఆయన చేస్తున్న యత్నాలు ఫలించాలని కాంక్షిస్తున్నాము.

'చింతామణి' నాటక ప్రదర్శనం వాయిదా

హైదరాబాద్, మార్చి 31

కళాప్రపూర్ణ ఆధ్యర్యాన నేటిరాత్రి జరగవలసిన "చింతామణి" ప్రదర్శనం అనివార్య కారణాలవల్ల జరగలేదనీ, రేపు సాయంత్రం 6 గంటలకు గాంధీ భవన్ హాలులో జరుగుతుందని నిర్వాహకులు ప్రకటించారు.

విద్యుచ్ఛక్తిసమస్యలపై పారిశ్రామిక ప్రతినిధుల చర్చలు

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, మార్చి 31

వివిధ పరిశ్రమలకు, విద్యుచ్ఛక్తి బోర్డుకు మధ్య వివిధ సమస్యలను పరిష్కరించడానికిగాను ఆంధ్రప్రదేశ్ వాణిజ్య పరిశ్రమల మండలుల సమాఖ్య పూనుకొన్నది.

ఈ సందర్భంగా సమాఖ్య వివిధ పరిశ్రమల ప్రతినిధుల సమావేశాన్ని ఏర్పాటు చేసింది.

సమావేశం ఏప్రిల్ 5వ తేదీ సాయంత్రం 4-30 గంటలకు జరుగుతుంది.

అస్సామ్ సంఘటనలతో సంబంధం లేదని మార్క్సిస్టుపార్టీ ప్రకటన

కలకత్తా మార్చి, 31 (పి. టి. ఐ)

నాగా ప్రాంతంలోను ఇతరత్రాను జరుగుతున్నాయని ప్రభుత్వం చెబుతున్న విద్రోహ చర్యలతో తమ పార్టీ కిట్టి సంబంధం లేదనీ అట్టి దుస్సాహస చర్యలకు తమపార్టీ వ్యతిరేకమని మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ పోలిట్ బ్యూరోనిన్న ప్రకటించింది.

ఆ ప్రకటనలో ఇంకా ఇలా ఉన్నది: "దేశీయాంగ మంత్రి శ్రీ వై. బి. చవాన్ మాపార్టీకి వ్యతిరేకంగా అసత్యమైన తీవ్రమైన ఆరోపణలు చేసి, పలు విధాలుగా బెదరించారు. రాజ్యసభలో ఈ నెల 27న ప్రకటన చేస్తూ తూర్పు మండలంలోని అస్సాం తదితర ప్రదేశాలలోని విద్రోహ శక్తులతో మా పార్టీకి సంబంధం ఉన్నట్టుగా చిత్రించారు. నిర్దాక్షిణ్యంగా చర్యలు గైకొంటామని ఆయన హెచ్చరిక చేశారు.

అభివృద్ధి నిరోధక పాలక వర్గాల వారు తలపెట్టే ఇటువంటి బెదరింపులకు కఠిన చర్యలకు మార్క్సిస్టు పార్టీ ఎన్నడూ భయపడ లేదు.

మా పార్టీకి వ్యతిరేకంగా కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం దానికి అగ్రగామిగా దేశీయాంగ మంత్రి కుట్రలు పన్నుతున్నారనీ ఆయన తలపెట్టిన దాడిని అమలు జరుపడానికై ఆయన ఈకట్టుకథలు సృష్టిస్తున్నారనీ ప్రజలకు స్పష్టం చేయదలచుకున్నాము.

అస్సాంలో అరెస్టు అయిన 20మంది లోను గతంలో పార్టీతో సంబంధంకల వారు ముగ్గురు మాత్రమే ఉన్నారు. వారిని వారుసభ్యులైన బంధభావియా శాఖను గత జనవరిలోనే దుస్సాహస చర్యలకు తలపడుతున్నందున రద్దుచేసి పార్టీనుండి వారిని బహిష్కరించాము. అరెస్టయిన వారిలో కాంగ్రెసుకు చెందిన ఉపాధ్యాయుడొకరు మిగిలిన వారు పేరుపడ్డ నేరస్థులు ఉన్నారు.

అస్సాంలో నిన్న కల్లోలాలన్నిటికీ కాంగ్రెసు విధానాలే కారణం ఇప్పుడీ చిక్కులనుండి బయటపడడానికి ప్రజాస్వామ్యశక్తులపై దాడికి ప్రభుత్వం తలపెట్టింది. మాపార్టీపై దాడి దానికి నాందీవంటిది అని ఆ ప్రకటన పేర్కొన్నది.

సమితి వాణిజ్య సభకై 20 లక్షల డాలర్ల ఖర్చు

న్యూఢిల్లీ, మార్చి 31 (పిటిఐ)

ఇక్కడ సుదీర్ఘంగా కొనసాగిన ఐక్యరాజ్యసమితి వాణిజ్య అభివృద్ధి వ్యవహారాల మహాసభ ఖర్చు 20 లక్షల డాలర్ల వరకు ఉంటుందని అంచనా.

121 దేశాలు, 44 సంస్థల తరపున 1600 మంది ప్రతినిధులు మహాసభకు హాజరైనారు.

42 వేలకు పైగా పేజీలతో కూడిన 5159 నివేదికలు జారీ అయినవి. వీటిప్రతులకై మొత్తం 2కోట్ల 77 లక్షల పేజీలను ముద్రించడం జరిగింది.

మహాసభ వివిధ విభాగాలను సమితి ఉద్యోగులు 560మంది స్థానిక సిబ్బంది 500 మంది నిర్వహించారు.

మద్రాసుముఖ్యమంత్రికి వ్యతిరేకంగా వైద్య విద్యార్థుల ప్రదర్శనలు

మద్రాసు, మార్చి 31 (యు.ఎన్.ఐ)

గత 26వ తేదీన మద్రాసు మెడికల్ కాలేజి హాస్టలుపై బస్సులలో సిబ్బంది దాడిచేసిన సంఘటనపట్ల ఆక్షేపణగా వెంగల్పట్ మెడికల్ కాలేజివిద్యార్థులు నిరాహారాలుచేస్తూ ఊరేగింపుజరిపి ముఖ్యమంత్రి అన్నాదురై బొమ్మను, వర్క్స్ మంత్రి కరుణానిధి బొమ్మను దహనం చేసారు.

ఊరేగింపు మెడికల్ కాలేజి హాస్పిటల్ చేరినప్పుడు విద్యార్థులు సూపరింటెండెంట్ గదిలో ప్రవేశించి అక్కడున్న అన్నాదురై, కరుణానిధి వర్ణచిత్రాలను తీసివేసారు.

ఉథాంట్ యూరప్ పర్యటన రద్దు

ఐక్యరాజ్యసమితి మార్చి31 రాయిటర్ మధ్యప్రాచ్యంలో విషమపరిణామాలను పురస్కరించుకొని సమితి ప్రధాన కార్యదర్శి ఉథాంట్ యూరప్ పర్యటనను రద్దు చేసుకొన్నారు.

సగరంలో నేడు

సామాయిక సగర్ యువజనసంఘం నిరాశ్రయ శిక్షణ సివిల్ సప్లయిస్ శాఖా మంత్రి శ్రీ పి.వి. రావు సాయంత్రం 6-30 లకు ప్రారంభోత్సవం చేస్తారు. తరువాత రామప్ప లక్ష్మి పిల్లల్ కోసం శ్రీ శ్రావణ్ చేసిన నాటకం ఆధ్యక్షత వహిస్తారు.

టి వో లి

నేడే చూడండి

(వయోజనులకు మాత్రమే)

9వ సంయుక్తవారం

దేవిక, జగ్గయ్య, జేబీరాణి, పద్మనాభ, ప్రభాకరరెడ్డి, మధుమతి (నృత్యతారా)

కమల్ రీగల్

హైదరాబాద్ హైదరాబాద్

సటరాజ్

నికిందరాబాద్

ఆటలు: 3-30, 6-15, 9-30.

లక్ష్మి రమేష్

వరంగల్ నిజామాబాద్

శ్రీనివాస్

ఖమ్మంమెట్టు

—ఇండియా రిలీజ్

(ఏప్రిల్ 1, 2, 3, 4 తారీఖులు)

: 11.00 గంటల ఆటలు

'విశాల హృదయాలు'

(తెలుగు)

తా॥ యన్. టి. రామారావు, గుమ్మడి నాగభూషణం, కృష్ణకుమారి, చంద్రకళ, రేలంగి గిరిజ వగైరా.

రాజేశ్వర్-నికిందరాబాద్

నేడే చూడండి!

పద్మశ్రీ పిక్చర్స్

"శ్రీ వెంకటేశ్వర మహాత్మ్యం"

(కొత్త ప్రింటు)

యన్. టి. రామారావు, సావిత్రి.

రాయల్-హైదరాబాద్

రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30

నేడే చూడండి! నేడే చూడండి!!

పద్మశ్రీ యన్.టి. రామారావు ద్విపాత్రాభినయం చేసిన అపూర్వ హాస్య రమణీయ చిత్రం

డి.వి.యస్. ప్రొడక్షన్స్

తిక్కశంకరయ్య

అశోక్-హైద్రాబాద్ అంజలి-సికింద్రాబాద్

రోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30

మరియు రామా వరంగల్ మోహన్ నిజామాబాద్ సుందర్ ఖమ్మంమెట్టు

గమనిక: కాంప్లిమెంటరీలు ప్రీపాసులు చెల్లనేరవు

నేడే చూడండి! నేడే చూడండి!!

అత్యుత్తమ వినోదాన్నిచ్చే అనమాన చిత్రం

పి. ఎస్. పి. ఫిలిమ్స్

ఆడిమ (కలర్)

దిలీప్‌కుమార్, వహీదారెహమాన్, మనోజ్‌కుమార్, సిమి, మోహన్‌చోటి, ఉల్హాస్, ఆగా, ప్రాణ్

దర్శకత్వం: ఎ. భీమ్‌సింగ్ నిర్మాత: పి. ఎస్. వీరప్ప సంగీతం: నౌషాద్

ప్యాలెస్ ఆషా ప్రకాష్ ప్యారడైజ్

హైద్రాబాద్ హైద్రాబాద్ హైద్రాబాద్ సికింద్రాబాద్

రోజూ 3 ఆటలు: 3-00, 6-15, 9-30

అప్సర బారంగాబాద్ తారందాజ్ గుల్బర్గా కారద హుండేడ్

—విజయ రిలీజ్

(ఏప్రిల్ 1, 2, 3, 4 తారీఖులు)

: 11.00 గంటల ఆటలు

ప్రమీలార్జునీయం

(తెలుగు)

తా॥ యన్. టి. రామారావు, వి. నాగయ్య, జమున, రేలంగి, గిరిజ వగైరా.

కమల్

హైదరాబాద్

RAHAT MAHAL

ఫోన్: 32647

నేడే చూడండి

జేమ్స్, కాంగ్స్, లీజ, కాల్, గిలాగోలస్, ఎడ్వర్డ్ మల్లారి.

ఆటలు: 3-30, 6-30, 9-30.

4వ సంయుక్తవారం

పేరాసను సామ్య భావంతోను, అజ్ఞానాన్ని నింపైన ప్రేమ హృదయంతోను లాభపరత్వాన్ని సహకార భావంతోను నిర్మూలించండి.

ఆజమ్ అన్నవారి

తల్లి ప్రేమ

దర్శకత్వం: శ్రీకాంత్ నిర్మాత: ఎమ్. ఆజమ్ సంగీతం: సుదర్శనం

పద్మశ్రీ ఎన్.టి. రామారావు, సావిత్రి, రామ్‌మోహన్, జాంబవ, నాగభూషణం, ఛాయాదేవి, పద్మనాభం, గీతాంజలి, కె. వి. చలం, ఝాన్సీ, రేలంగి, విజయలక్ష్మి.

దీపక్-హైదరాబాద్ చిత్రాణి-నికిందరాబాద్

రోజూ 3 ఆటలు: 2-30, 6-00, 9-30.

సరోజ్-మలక్‌పేట్ —పూర్ణా రిలీజ్

భారతీయుల ప్రసన్న దైవమైన

మహాభక్తుడు వీరాంజనేయుని ఉజ్జ్వల పౌరాణిక గాథ

మహిళా ఫిలిమ్స్

"వీరాంజనేయ"

[illegible]

ఆధ్వర్యంలో మీ [illegible] ఫిలిమ్స్ వస్తుంది